విశాలాంధ్ర

ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

ఆదివారం 26 జనవరి 2025 8 పేజీలు



ప్రజాస్వామ్యంలో ఓటు విలువైనది

- ఏలూరులో ఘనంగా 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం
- ఓటర్ల దినోత్సవ ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్

విశాలాంధ్ర ప్రతినిధి -ఏలూరు : ఓటు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరికి తెలియజేయాల్సిన అవసరం ఉందని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ కె.వెట్రిసెల్వి అన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశ మందిరంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టర్ సమావేశం నిర్వహించి, జిల్లా అధికారులు, విద్యార్థులు, కలెక్టరేట్ సిబ్బందితో ఓటరు ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు పూర్తి అయిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆమె కోరారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ఓటు హక్కుకు ఉన్న విలువను ఓటర్లు తెలుసుకొని వారి అమూల్య మైన ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. జిల్లాలో 7 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 16,37,555 ఓటర్లుగా నమోదై వున్నారన్నారు. 2024 తుది ఓటర్ల జాబితా నాటినుంచి 2025 తుది ఓటర్ల జాబితా సవరణ నాటికి 18-19 వయస్సు గల యువ ఓటర్లు 24,735 మంది ఓటర్లుగా నమోదు చేసుకున్నారని, దివ్యాంగుల ఓటర్లు 19,970 మంది, ఎలక్ట్రోల్స్ నమోదు చేయబడిన స్త్రీలు 1049 మంది, 1000 మంది పురుషులు జిల్లాలో ఉన్నారన్నారు. అనంతరం సీనియర్ సిటిజన్ ఓటరులైన దేవరపల్లి కుటుంబరావు, బి.దమయంతి, ఇందుకూరు వెంకట లక్ష్మీపతి రాజులను కలెక్టర్ సన్మానించారు. తొలుత గోదావరి సమావేశ మందిరం వద్ద ఏర్పాటు చేసిన ఓటరు నమోదు, నమూనా మోడరన్ పోలింగ్ ▶మిగతా 2లో..

నిరుద్యోగులు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలి

విశాలాంధ్ర - పిఠాపురం : కాకినాడ జిల్లా పిఠాపురంలో అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) పిఠాపురం నియోజవర్గ మహాసభ శనివారం జరిగింది. ఈ మహాసభకు ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి వై. బాబి, సిపిఐ కాకినాడ జిల్లా కార్యదర్శి కె.బోడకొండ, సిపిఐ పిఠాపురం కార్యదర్శి రామకృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి ▶మిగతా 2లో..

కూటమికి సవాల్...ఆ రెండు పథకాలు

- తల్లికి వందనంపై ప్రజల్లో అసంతృప్తి
- రైతు భరోసా కోసం అన్నదాత ఎదురుచూపు
- ఎన్నికల హామీల అమలు ఏదంటూ ప్రశ్న

విశాలాంధ్ర బ్యూరో-ఏలూరు : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 7 నెలలు పూర్తి కావస్తున్నా ఇంకా సూపర్ సిక్స్ పథకాలలో కొన్నింటిని అమలు చేయడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తోంది. దీనికి ప్రధాన కారణం నిధుల లేమి అని చెబుతున్నారు. హామీల అమలులో ఇంకా స్పష్టత లేదనేది వాస్తవం. తాము అధికారంలోకి వచ్చిన తక్షణం ఎన్నికలలో హామీ ఇచ్చినట్లుగా సామాజిక పింఛన్లు రూ.3 వేల నుండి రూ.4 వేల వరకు పెంచడంతోపాటు అదనంగా రూ.3వేలు ఇచ్చి హామీని నెరవేర్చుకుంది. ఉచిత గ్యాస్ పథకం అమలు చేసింది. కీలకమైన ఎన్నికల వాగ్దానాలు ఇంకా మిగిలి ఉన్నాయి.రైతు భరోసా,కొత్త పింఛన్లు,ఉచిత బస్సు వంటి పథకాలపై ఇంకా అధ్యయనం చేస్తూనే ఉంది. ఈ పథకాలను అమలు చేయడం సాధ్యం కాదని వైసిపి పదేపదే ప్రచారం చేస్తుంది.

కీలకంగా మారిన తల్లికి వందనం

అమ్మ ఒడి పథకాన్ని తల్లికి వందనంగా మార్చారు. ఇంతవరకు తల్లుల ఖాతాలలో నిధులు జమ కాలేదు. వచ్చే అకడమిక్ ఏడాది నుంచి ఈ పథకాన్ని అమలు చేస్తామని ప్రభుత్వం చెబుతుంటే కొంతమంది తల్లులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎంతమంది పిల్లలు ఉంటే వాళ్లందరికీ ఈ పథకం వర్తింప చేస్తామని ఎన్నికల వేళ హామీ ఇచ్చారు. విద్యా సంవత్సరం ముగుస్తున్న వేళ తల్లికి వందనం మీద ఒత్తిడి పెరుగుతోంది. తల్లికి వందనం పథకం విద్యార్థుల తల్లులకు సంబంధించి హామీ ఇవ్వడంతో వారు ▶మిగతా 2లో..

గోదావరి పుష్కరాలకు ముహూర్తం ఖరారు

- కొవ్వూరు పుష్కర ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న ఎమ్మెల్యే ముప్పిడి
- 2027 జులై 23 నుంచి ఆగస్టు 3 వరకు పుష్కరాల నిర్వహణ

విశాలాంధ్ర-కొవ్వూరు : మహా కుంభమేళా జరుగుతున్న వేళ గోదావరి పుష్కరాల ఏర్పాట్లు ప్రారంభం అవుతున్నాయి. కోట్ల మంది పవిత్రంగా భావించే గోదావరి పుష్కరాలకు ముహూర్తం ఖరారైంది. దేశ విదేశాల నుంచి గోదావరి పుష్కరాలకు భక్తులు తరలి రానున్నారు. దీంతో కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే పుష్కరాల ప్రాధాన్యతను గుర్తించి నిధులను విడుదల చేసింది. తాజాగా రైల్వే శాఖ గోదావరి పరివాహక స్టేషన్లో సౌకర్యాల కోసం నిధులను ప్రకటించి ముందస్తు కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. పుష్కరాల కోసం వచ్చే భక్తుల కోసం పలు నిర్ణయాలు తీసుకుంటున్నారు. గోదావరి పుష్కరాలకు ఈసారి ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. 2027 జూలై 23 నుంచి ఆగస్టు మూడు వరకు గోదావరి పుష్కరాల నిర్వహణకు నిర్ణయం తీసుకున్నారు. 2015లో ఇదే గోదావరి పుష్కరాలు ప్రారంభమైన వేళ పలు సంఘటనలు జరిగి విషాదం చోటుచేసుకుంది. ఈసారి

అలాంటి సంఘటనలు జరగకుండా అధికార యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుంది. ఈసారి పుష్కరాల కోసం ఎనిమిది కోట్ల మంది ▶మిగతా 2లో..

జిల్లాలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

విశాలాంధ్ర - కాకినాడ : 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమం శనివారం కాకినాడ స్మార్ట్ సిటీ సమావేశ మందిరంలో ఘనంగా జరిగింది. కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఏడీసీ కేటీ సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, కాకినాడ నగర పాలక సంస్థ కమిషనర్ భావన, కాకినాడ జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్ మురళీకృష్ణ హాజరయ్యారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఓటర్ల ప్రతిజ్ఞ చేశారు. ఐదుగురు సీనియర్ సిటిజన్లను సత్కరించారు. 2025, జనవరి 21 నాటికి 18 సంవత్సరాల పూర్తి చేసుకున్న 8 మంది యువ ఓటర్లకు జేసీ, కమిషనర్, జేఎన్టీయూ వీసీ చేతులు మీదుగా ఈ ఎపిక్ కార్డులు అందజేశారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. కాకినాడ పట్టణ నియోజకవర్గానికి సంబంధించి గత 2024-

సాధారణ ఎన్నికల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఏఈఆర్ఓలు, బిఎల్వోలకు ప్రశంసా పత్రాలు అందించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ మాట్లాడుతూ భారతదేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ చాలా ప్రత్యేకమైనదన్నారు. దేశ భవిష్యత్తును నిర్దేశించే ప్రజా ప్రతినిధులను కేవలం ఓటు హక్కు ద్వారానే ఎంపిక చేసుకోవడం జరుగుతుందని, 40 శాతం ప్రజలు ఓటు హక్కుపై సరైన అవగాహన లేకపోవడంతో నిరంకుశత్వానికి గురై, తమ హక్కులు కోల్పోవడం ద్వారా ప్రజాస్వామ్యానికి విఘాతం కలుగుతుందన్నారు.

జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా మాట్లాడుతూ కాకినాడ జిల్లాకు సంబంధించి సుమారుగా 16 లక్షల మంది ఓటర్లగా నమోదై ఉన్నారని తెలిపారు. జిల్లా అధికారులు, రాజకీయ పార్టీ ప్రతినిధులు అత్యధిక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా గత 2024లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో 80.03 శాతం ఓటింగ్ నమోదైందని ఆయన పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం కొత్త ఓటర్లు నమోదవుతున్నందున ఓటు హక్కు విలువను తెలియపరుస్తూ ఓటర్లకు చైతన్యం కలిగించాల్సిన అవసరం ▶మిగతా 2లో..

భారత గణతంత్ర వేడుకలకు సర్వం సిద్ధం : కలెక్టర్

విశాలాంధ్ర -ఏలూరు : భారత 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జనవరి 26వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు ఏలూరు పోలీస్ పెరేడ్ మైదానంలో జిల్లా కలెక్టరు, జిల్లా మేజిస్ట్రేట్ కె.వెట్రిసెల్వి జాతీయ పతాకావిష్కరణ చేస్తారు. అనంతరం ఉదయం 9.05 గంటలకు పోలీస్ గౌరవ వందన స్వీకరణ, ఉ. 9.15 గంటలకు జిల్లా ప్రగతిపై కలెక్టర్ సందేశం, అనంతరం పోలీసు కవాతు, ఉ. 9.45 గంటలకు విద్యార్థినీ విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రగతి శకటాల ప్రదర్శన ఉదయం 11 గంటలకు ప్రశంసా పత్రాల బహుకరణ, ఉ.11.30 గంటలకు వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ సందర్శన, లబ్దిదారులకు ఉపకరణములు, రుణాల పంపిణీ అనంతరం వందన సమర్పణ చేస్తారు.

ఘనంగా ఓటర్ల దినోత్సవం

విశాలాంధ్ర - ఉండి : మండల పరిధిలోని మహదేవపట్నం, ఉండి, చెరుకువాడ, కోలమూరు, ఎండగండి, జెడ్పీహెచ్ స్కూల్‌లో జాతీయ ఓటర్ల దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు.

మహాదేవపట్నం ఉండి హైస్కూల్‌లో సీనియర్ ఓటర్లను జనసేన ఉండి నియోజకవర్గ ఇంచార్జి జుత్తిగ నాగరాజు, స్థానిక తహసీల్దార్ కావడి నాగార్జున దుశ్శాలువా పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించారు. స్కూల్ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఉండి హైస్కూల్ నుండి పెద వంతెన సెంటర్ వరకు ర్యాలీ మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు, నాగార్జున మాట్లాడుతూ అవినీతికి తావులేని రాజకీయ నాయకులను ఎన్నుకోవాలి అన్నారు. ఓటు ఎంతో విలువైందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, కేతిరెడ్డి గోపాలకృష్ణ, అనిల్ కుమార్, కెవి సుభాషిని, జమాల్, నాయుడు, గ్రామ రెవెన్యూ అధికారులు చిన్నారావు, శ్రీనివాసరావు, ఆచార్యులు, బాబి, మరియమ్మ, గొల్లమ్మ, స్కూల్ విద్యార్థులు సీనియర్ ఓటర్లు తదితరులు పాల్గొన్నారు.

నేటి విద్యార్థులే రేపటి పౌరులు

విశాలాంధ్ర - ఉండి : నేటి విద్యార్థులే రేపటి పౌరులని విద్యార్థి దశ నుండే మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఎన్ఆర్‌పి

అగ్రహారం గ్రామ సర్పంచ్ సురవరపు కనకదుర్గ వెంకటాచార్యులు అన్నారు. మండల పరిధిలోని ఎన్ ఆర్ పి అగ్రహారం జడ్పిపి పీహెచ్ హైస్కూల్ను పంచాయతీ బృందం స్కూలును శనివారం సందర్శించి స్కూల్ ప్రధానోపాధ్యాయులు ముక్కు వెంకట సత్యనారాయణను ఆట స్థలం ఎలా ఉంది, మధ్యాహ్నం భోజనం ఎలా ఉంది, బాత్‌రూమ్స్ వాటర్ సదుపాయాలు, ఎలా ఉన్నాయి అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కనక దుర్గ వెంకటాచార్యులు వార్డ్ మెంబర్ సత్యనారాయణ, ఎంపీటీసీ సువర్ణ లక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జెవిటి నాయుడు, వార్డ్ మెంబర్స్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డుకు శంకుస్థాపన

విశాలాంధ్ర-పెంటపాడు : మండలంలోని పడమర విప్పర్రు గ్రామంలో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు కూటమి నాయకులతో కలిసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ తాడేపల్లిగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు

బొలిశెట్టి శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని రోడ్లు వేయాలన్న సంకల్పంతో పనిచేస్తున్నామన్నారు. గతంలో పల్లెపోరు కార్యక్రమంలో, ఎన్నికల హామీలో విప్పర్రు గ్రామ ప్రజలకు ఇచ్చిన మాటను తాను జవ దాటలేదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. రెండవ దశలో మోంజిపాడు జంక్షన్ నుండి పెంటపాడు వరకు రోడ్డు నిర్మాణ పనులు పూర్తిచేసి ఆ రోడ్డును విప్పర్రు గ్రామ ప్రజలకు అంకితం చేస్తామని తెలియజేశారు. తెదేపా ఇంచార్జ్ వలవల బాబ్జి మాట్లాడుతూ ప్రభుత్వం దగ్గర నిధులు లేకపోయినప్పటికీ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరుస్తుందని అన్నారు. బిజెపి ఇంచార్జ్ ఈతకోట తాతాజీ మాట్లాడుతూ స్థానిక ఎంపీ సహకారం రోడ్డు నిర్మాణానికి అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పడమర విప్పర్రు సర్పంచ్ తెంటు జయలక్ష్మి, గ్రామ పెద్దలు పసల అచ్యుతం, పసల చంటి, పసల కొండ, నైనాల సూర్యచంద్రరావు, మైలవరపు గోపాలకృష్ణ, మైలవరపు రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల దినోత్సవం

(1వ పేజీ తరువాయి)

ఉందన్నారు. జేఎన్టీయూ వీసీ మురళీకృష్ణ మాట్లాడుతూ భూమి మీద జీవించడానికి ఓ2(గాలి) ఎంత అవసరమో ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు చాలా విలువైనదన్నారు. ప్రపంచ దేశాల్లో భారతదేశంలోనే ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రత్యేక స్థానం ఉందని, రానున్న రోజుల్లో ప్రపంచ వ్యాప్తంగా భారతదేశానికి అత్యద్భుతమైన భవిష్యత్తులో ఉందని ఆయన అన్నారు.

కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ మనోహర్, ఎంహెచ్ఓ డాక్టర్ ఎం.పృథ్వీచరణ్, టౌన్ ప్లానింగ్ అధికారి కృష్ణారావు, జిల్లాలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులు జి. సాయిబాబా(టీడీపీ), ఆర్ వెంకటేశ్వరరావు (వైఎస్సార్సీపీ), కే. కృష్ణమోహన్ (ఆప్), కాకినాడ అర్బన్ డిప్యూటీ తహశీల్దార్ కృష్ణ కుమారి, ఎన్నికల డీటీ కె.గోవింద రాజు, బి. రాజు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తొలుత జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కాకినాడ జేఎన్టీ జంక్షన్ వద్ద నిర్వహించిన ఓటర్ల అవగాహన ర్యాలీని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా జెండా ఊపి ప్రారంభించారు. జేఎన్టీ జంక్షన్ వద్ద ప్రారంభమైన ఈ అవగాహన ర్యాలీ సీబీఎం జంక్షన్, త్రీ లైట్ జంక్షన్ మీదుగా వివేకానంద పార్కు వరకు సాగింది.

ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, పోలీస్ అధికారులతో కలిసి ఓటర్ల ప్రతిజ్ఞ చేశారు. ఈ ర్యాలీలో వివిధ శాఖల అధికారులు, ఎన్ సీసీ, ఎన్ఎస్ఎస్ క్యాడెట్లు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆ రెండు పథకాలు

(1వ పేజీ తరువాయి)

నిరాశపడుతున్నారన్న వాదన వినిపిస్తోంది. ఈ విషయంలో ప్రభుత్వం పునరాలోచించి తక్షణం సానుకూలమైన నిర్ణయం తీసుకోవాలని విద్యార్థుల తల్లులు కోరుతున్నారు.

మిగిలిన పథకాల ఊసే లేదు

అన్నదాత సుఖీభవ,18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు వారి ఖాతాలో రూ.1500 వేయడం, నిరుద్యోగులకు రూ.3 వేల భృతి వంటివి ఉన్నాయి.

ఈ పథకాలు ఎప్పుడు అమలు చేస్తారా అని ప్రజలు ఆలోచనలో పడ్డారు. ఈ పథకాలు అమలు చేయడం అంత సులువు కాదని దీంతోపాటు ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కారణంగా ఆటో డ్రైవర్ల ఉపాధికి దెబ్బ కొడుతుందనే ఆలోచన కూటమి ప్రభుత్వంలో ఉంది. దీన్నిబట్టి సూపర్ సిక్స్‌లో మిగతా పథకాలను ఎలా అమలు చేస్తారో వేచి చూడాలి. విధి విధానాలను కూడా మరోసారి పరిశీలించి అమలు చేయాలని మేధావులు కోరుతున్నారు.

తీర్చిదిద్దాలి

(1వ పేజీ తరువాయి)

రాకముందు నిరుద్యోగులకు, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక ఆ విషయం మర్చిపోయారని అన్నారు. ఉద్యోగం లేని వారికి 3000 రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తామని ఆరు నెలలు గడుస్తున్న ఆ ఊసే లేదన్నారు. రోజురోజుకు నిరుద్యోగం పెరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. దేశంలోనే నిరుద్యోగ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ మిగిలిపోతుం దని, తక్షణమే ఉద్యోగకల్పన కల్పించాలని అన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్సు మెంట్ తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 6, 7, 8, 9 తేదీలలో శ్రీకాకుళంలో జరిగే ఏఐవైఎఫ్ రాష్ట్ర 22వ మహాసభలను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఆ మహాసభల ద్వారా కార్యాచరణ సిద్ధం చేసి యువకుల్ని, నిరుద్యోగుల్ని కూడగట్టి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. అనంతరం ఏకగ్రీవంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పీతల సుభాష్, ఉపాధ్యక్షులుగా శాఖ సిద్ధు, కార్యదర్శిగా వి. లోవ, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బాలేం కిరణ్, సహాయ కార్యదర్శిగా ఉప్పటి నాని బాబు, యువ మహిళ కార్యదర్శిగా సిహెచ్ గీత, కోశాధికారిగా ఆర్. సాయి కృష్ణ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు మానెడ్డి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

ఓటు విలువైనది

(1వ పేజీ తరువాయి)

కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు, ఆర్డీవో అచ్యుత అంబరీష్, జడ్పీ సీఈవో కె.సుబ్బారావు, డిఆర్డిఎ పిడి ఆర్.విజయరాజు, సెట్ వెల్ సీఈవో కె.ప్రభాకరరావు, తహసీల్దార్ శేషగిరి, కలెక్టరేట్ ఏవో నాంచారయ్య, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటర్ల దినోత్సవ ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్

15వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని స్థానిక ఇండోర్ స్టేడియం నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీని కలెక్టర్ కె.వెట్రిసెల్వి జెండా ఊపి ప్రారంభించారు. ఓటరుగా నమోదు కావడం ప్రతి ఒక్కరికి గర్వకారణమని, ఓటువేసే వ్యక్తి ప్రజాస్వామ్యానికి శక్తి అని ప్లే కార్డ్సను చేతబట్టి నినాదాలతో విద్యార్థినీ విద్యార్థులు ర్యాలీని కొనసాగించారు. ఫైర్ స్టేషన్ సెంటర్ వద్ద మానవహారంగా ఏర్పడి ఓటరు దినోత్సవ ప్రతిజ్ఞను కలెక్టర్ చేయించారు.

కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి.ధాత్రి రెడ్డి, డిఆర్ఓ వి.విశ్వేశ్వరరావు, డిప్యూటీ కలెక్టర్ దేవకిదేవి, ఆర్డిఓ అచ్యుత అంబరీష్, డిఆర్డిఏ పిడి ఆర్.విజయరాజు, డిఇఓ వెంకటలక్ష్మమ్మ, వివిధ శాఖల అధికారులు, కళాశాల, పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

శివపురం పంచాయతీలో రూ.13 లక్షల నిధులు గోల్‌మాల్

విశాలాంధ్ర - చింతలపూడి : శివపురం పంచాయతీలో రూ.13 లక్షల నిధులు గోల్‌మాల్ అయినట్లు పెద్ద ఎత్తున చర్చలు సాగుతున్నాయి. చింతలపూడి మండలం శివపురం గ్రామంలో 2021, 2022 లో జరిగిన చేపల వేలంపాట డబ్బులు కట్టడం లేదని తెలుస్తోంది. శివపురం గ్రామంలో

జరుగుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. వైకాపా అధికారంలో ఉన్నప్పుడు ఆనాడు అధికారం చలాయించిన నాయకులు తమ బినామీల చేత చేపలు పాట పాడించి డబ్బులు కట్టకుండా మానేశారు అని సమాచారం. ఆనాడు అధికారాన్ని ఉపయోగించుకొని పంచాయతీకి కట్టాల్సిన రూ.13 లక్షల 71వేల 500 నిధులు స్వాహా చేసినట్లు తెలుస్తోంది. తొలిసారిగా మే నెల 6వ తేదీనలో ఆరు చెరువులు వేలం పాట జరగ్గా వాటిలో రూ. 87వేలు కట్టాల్సి ఉంది. రెండోసారి మరల ఆరు చెరువులకు జరిగిన వేలం పాటలో 2022 మార్చి 19న రూ.12 లక్షల 84 వేలు 500 కట్టాల్సి ఉంది. రాష్ట్రంలో తెదేపా అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి ఈ విషయం వెలుగులోకి ఆధారాలతో సహా బయటికి వచ్చింది.డబ్బులు కట్టడానికి ముందుకు వస్తున్న దాఖలాలు లేవని పలువురు అంటున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా ఆయన మాట్లాడుతూ ఇదే విషయమై డబ్బులు కట్టాల్సి ఉన్నవారికి లీగల్ నోటీసులు ఇప్పించామని తెలిపారు. చట్టబద్ధమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు.

ఓటు విలువ తెలుసుకోవాలి

విశాలాంధ్ర -లింగపాలెం: ప్రతి ఒక్కరూ ఓటు విలువ తెలుసుకోవాలని, ఓటు హక్కును వినియోగించుకోవాలని, అర్హత ఉన్న వారంతా ఓటర్లుగా నమోదు చేసుకోవాలని అధికారులు తెలిపారు. ఓటర్ల దినోత్సవం పురస్కరించు కొని లింగపాలెం మండలంలో అధికారులు పలు కార్యక్రమాలు నిర్వహించారు. డిప్యూటీ కలెక్టర్, చింతలపూడి నియోజకవర్గ ఓటర్ల నమోదు అధికారి ముక్కంటి ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా ఓటు హక్కును తెలియజేస్తూ ప్రదర్శన చేశారు. మానవహారం నిర్వహించారు. రెవెన్యూ కార్యాలయంలో సీనియర్ ఓటర్లకు, కొత్తగా ఓటు హక్కు వినియోగించుకున్న యువతను అధికారులు సత్కరించారు. ఓటు హక్కును తెలియజేస్తూ, అవగాహన కల్పిస్తూ నిర్వహించిన రంగవల్లుల పోటీలలో విజేతలైన మహిళలకు, పాఠశాలలో నిర్వహించిన వ్యాచరచన, ప్రసంగాల పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమాలలో తహసిల్దార్ నజీమ్, ఎంపీడీవో వాణి, మండల విద్యాశాఖ అధికార్లు రామారావు, రవీంద్ర మండల పంచాయతీ విస్తరణ అధికారి రత్నకుమార్, డిప్యూటీ తహసిల్దార్ ప్రసాద్,రీసర్వే డిప్యూటీ తహసిల్దార్ నాగబాబు,గ్రామ రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ముహుర్తం ఖరారు

(1వ పేజీ తరువాయి)

భక్తులు వస్తారని అంచనాలు వేస్తున్నారు. దీంతో గోదావరి జిల్లాలో పుష్కరఘాట్లకు 904 కోట్లతో అధికార యంత్రాంగం ప్రతిపాదన సిద్ధం చేసింది. 2027 ముసాయిదా యాక్షన్ ప్లాన్ కు ప్లాన్ కూడా సిద్ధమైంది. ప్రస్తుతం ఉన్న 17 ఘాట్లకు రోజుకు 75 లక్షల 11వేల 616 మంది వస్తారని అంచనా వేస్తున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఇరిగేషన్ టూరిజం దేవాదాయ అధికారులతో పుష్కర ఏర్పాట్లపై ఇప్పటికే సమీక్షించారు మరో నాలుగు కొత్తఘాట్లు అవసరమని భావిస్తున్నారు. యాత్రికుల బస ఏర్పాట్లపై చర్చించారు.

కొవ్వూరు గోష్పాద క్షేత్రం తదితర ప్రాంతాలపై ఇప్పటికే ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పలు సమీక్షలు నిర్వహించి తగిన ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వానికి సమర్పించారు.

సార్వా రవాణా బకాయిలు చెల్లింపునకు చర్యలు తీసుకోండి : జేసీని కోరిన ఎంపీ

విశాలాంధ్ర ప్రతినిధి -ఏలూరు : సార్వా సీజన్ సమయంలో ధాన్యం రవాణా చేసిన లారీ యజమానుల బకాయిల చెల్లింపునకు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డికి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సూచిం చారు. శనివారం ఏలూరులోని ఎంపీ క్యాంపు కార్యాల యంలో తమకు ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలు ఇప్పించాలని శ్రీ ఆంజనేయ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

ఆధ్వర్యంలో చింతలపూడికి చెందిన లారీ ఓనర్లు ఎంపీ మహేష్ కుమార్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. సార్వాకు సంబంధించి 17478.04 మెట్రిక్ టన్నుల ధాన్యం తమ అసోసియేషన్ ద్వారా లారీలతో తరలించగా రూ.1,18,97,070 కోట్ల రూపాయలు బకాయిలు రావాల్సి ఉందని ఎంపీ మహేష్ కుమార్ దృష్టికి తీసుకువచ్చి ఆ బాకాయిలను ఇప్పించాలని కోరారు. దీనిపై స్పందించిన ఎంపీ మహేష్ ఈ విషయాన్ని ఫోన్ ద్వారా జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డికి వివరించారు. లారీ యజమానుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని వీలైనంత త్వరగా బకాయిలు చెల్లించాలని జేసికి ఎంపీ మహేష్ సూచించారు. ఈ విషయంపై జేసీ మాట్లాడుతూ ప్రభుత్వ నుంచి నిధులు విడుదల చేశారని, లారీ యజమానుల బకాయిల చెల్లింపునకు చర్యలు తీసుకుంటామని ఎంపీ మహేష్ వివరించారు.

ధరలను అదుపు చేయాలి

విశాలాంధ్ర -భీమవరం: అడ్డూ అదుపూ లేకుండా పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో ప్రజలు నలిగిపోతున్నారని, వెంటనే ధరలను తగ్గించడానికి పాలకులు చర్యలు చేపట్టాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి లంక కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యవర్గ సమావేశం శనివారం దండు శ్రీనివాసరాజు అధ్యక్షతన భీమవరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా లంక మాట్లాడుతూ ఉల్లి, వెల్లుల్లి, పప్పులు, వంట నూనెలు, బియ్యం ధరలు నిత్యం పెరుగుతున్నాయని విమర్శించారు . విద్యుత్ చార్జీలు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పాలకులు అడ్డగోలుగా పెంచడం దారుణమని ధరలను అదుపు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కె.జి బేసిన్ లోని గ్యాస్‌ను ఇతర రాష్ట్రాలకు తరలించుకుపోతున్నారని, మన రాష్ట్రంలో దాన్ని ఇంటింటికీ సరఫరా చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నాయకులు మధు, కె.వెంకటపతిరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకు పునరంకితం కావాలి

విశాలాంధ్ర -భీమవరం: రాజ్యాంగం ఔన్నత్యానికి, ప్రజాస్వామ్య పరిరక్షణకు విద్యార్థులు పునరంకితం కావాలని ఆర్.ఆర్.డి.ఎస్. ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కె.జె.ప్రసూన అన్నారు. ఓటర్ దినోత్సవం, గణతంత్ర వేడుకల్లో భాగంగా కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు మూడు రోజుల



పాటు నిర్వహించిన పోటీలు శనివారం ముగిసాయి. పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు, జ్ఞాపికలు ప్రదానం చేశారు. తొలుత ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటుపడదామని, ఓటు హక్కు పవిత్రతను కాపాడతామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కాకుమాని శ్రీనివాసరావు, అధ్యాపకులు డాక్టర్ పి.రాజశేఖర్, పి.అమూల్య రావు, ఎల్. నరసింహారావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఓటు వజ్రాయుధం

విశాలాంధ్ర -భీమవరం: ఓటు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరు గుర్తించాలని, ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు ఒక ఆయుధమని, 18 సంవత్సరాల వయస్సు నిండిన యువత ఓటర్లుగా నమోదు కావాలని డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు అన్నారు. కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో 15వ నేషనల్ ఓటర్స్‌డే నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా రెవిన్యూ అధికారి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎన్నికలపై యువతకు ఆసక్తిని పెంచేలా 18 ఏళ్లు నిండిన వారు అందరూ ఓటు వేసేలా ప్రోత్సహించేందుకు జనవరి 25 వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవంగా జరుపుకుంటు న్నామన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు. ఓటు హక్కు పై అవగాహన కలిగేలా ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా కార్యక్రమాన్ని ప్రొజెక్టర్ ద్వారా ప్రదర్శించి అవగాహన కల్పించారు. చివరిగా ఎక్కువసార్లు ఓటు హక్కు వినియోగించు కున్న సీనియర్ సిటిజెన్లను జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో భాగంగా డిఆర్ఓ, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, డ్వామా పిడి, రెవెన్యూ సిబ్బంది, దృశ్యాలువలు, పూలదండలతో సత్కరిం చారు. జిల్లాలోని వివిధ పాఠశాలల్లో ఓటు హక్కు వినియోగంపై నిర్వహించిన వ్యాచరచన, వకృత్వం పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, మెమెంటోలను అందజేశారు. కార్యక్రమంలో కెఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణ రెడ్డి, డ్వామా పిడి డా.కె సి హెచ్ అప్పారావు, డీఈవో ఇ.నారాయణ, కలెక్టరేట్ ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ మద్రాపు సన్యాసిరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, సీనియర్ సిటిజన్స్, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

వేలేరుపాడు : జాతీయ 15వ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండలంలో శనివారం అధికారుల ఆధ్వర్యంలో జిల్లా

పరిషత్ ఉన్నత పాఠశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ర్యాలీ నిర్వహించారు. ఓటుహక్కుపై ఓటర్లకు అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ చేయించారు. ఓటు హక్కు ప్రాముఖ్యత తెలియజేశారు. ఈ సందర్భంగా వ్యాసరచన, వకృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు, ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతు లను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిపూటీ డి.ఈ.ఓ జి.రామ్ మోహనరావు, తహశీల్దారు డి.వి.సతనారాయణ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి యం. శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

పెదపాడు: నైపుణ్యం, జ్ఞానంతో కూడిన విద్యను నేర్చుకుని విద్యార్థులు జీవితంలో ముందుకు సాగాలని పెదపాడు జెడ్ పి హై స్కూలు ప్రధానోపాధ్యాయులు పి వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక పెదపాడు జెడ్పి హైస్కూల్లో శుక్రవారం

జాతీయ బాలిక దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు . కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ చదువు ,క్రమశిక్షణ, ఆరోగ్యం, ఒత్తిడి లేని విద్య ద్వారా ప్రతి విద్యార్థి భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో మహిళా పోలీసులు వి. అరుణాదేవి, జి. లక్ష్మీ శాంతి, ఏఎన్ఎం వి. రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం : 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శనివారం ప్రతిజ్ఞ నిర్వహించారు.రెవెన్యూ డివిజన్ ఆఫీసర్, ఖతీబ్ కౌసర్ భానో, మున్సిపల్ కమిషనర్

ఎం. యేసుబాబు, తాడేపల్లిగూడెం తహసీల్దార్ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బొలిశెట్టి శ్రీనివాస్, ప్రభుత్వ విప్, శాసనసభ్యులు హాజరయ్యారు. జనసేన పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశి, పెంటపాడు మండల అధ్యక్షులు పుల్ల బాబి, రూరల్ మండల అధ్యక్షులు అడప ప్రసాద్, అడబాల నారాయణమూర్తి లతో పాటు కూటమి నాయకులు ఈతకోట తాతాజీ, నరసే సోమేశ్ తదితరులు పాల్గొన్నారు.

పెదపాడు: ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి

మూల స్తంభం అని, 18 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని పెదపాడు జెడ్‌పి హై స్కూలు ప్రధాన ఉపాధ్యాయులు పి వెంకటేశ్వరరావు అన్నారు.

స్థానిక పెదపాడు హైస్కూల్లో శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది ఓటర్ల ప్రతిజ్ఞ చేశారు.

అనంతరం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అనంతరం పెదపాడు గ్రామంలో ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికులకు బకాయిలు చెల్లించాలి

విశాలాంధ్ర-ఏలూరు: జిల్లా కేంద్ర సర్వజన ఆస్పత్రిలో, జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ఆసుప త్రులలో కాంట్రాక్టు కార్మికు లకు 18 నెలల పిఎఫ్ బకాయిలు చెల్లిం చాలని, ఐదు నెలల

జీతాలు బకాయిలు చెల్లించాలని కార్మికులు సమ్మెబాట పట్టారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఏపీ మెడికల్ కాంట్రాక్టు అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ)అధ్యక్షులు కృష్ణమాచార్యులు, జిల్లా కార్యదర్శి వి.దత్తాత్రేయ, బ్రాంచి కార్యదర్శి విజయ కరీమా నాయకత్వం వహించారు. సీపీఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరు హేమశంకర్, నాయకులు బళ్ల దుర్గారావు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు డాంగే, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నగర అధ్యక్ష, కార్యదర్శులు, కొండేటి బేబి, అడ్డగర్ల లక్ష్మి ఇందిరా, విజయ మద్దతు తెలియజేశారు.

పరుగు పందెంలో అఖిల్‌కు ప్రథమ స్థానం

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం బాలుర హైస్కూల్లో ఎనిమిదో తరగతి చదువుతున్న ఎం. అఖిల్ శ్రీ వర్మ పరుగు పందెం పోటీల్లో ప్రథమస్థానం సాధించాడని హైస్కూల్ ఫిజికల్ డైరెక్టర్ ఎం. పద్మావతి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ భీమవరం డిఎన్ఆర్ కళాశాల గ్రౌండ్‌లో రిపబ్లిక్ డే సందర్భంగా నిర్వహించిన పోటీలలో గణపవరం మండలం సరిపల్లి గ్రామానికి

చెందిన ఎమ్ ఎన్ ఆర్ రాంబాబు, త్రివేణి దంపతుల కుమారుడు ఎం. అఖిల్ శ్రీవర్మ 600 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం సాధించాడని ఆమె తెలిపారు. అఖిల్‌శ్రీ వర్మను రుద్రరాజు ఫౌండేషన్ చైర్మన్ ఆర్ వి ఎస్ రాజు స్కూల్ ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

ఉద్యోగ ఉపశమనానికి క్రీడలు దోహదం

ఈఈ దేవ ప్రకాష్

విశాలాంధ్ర- ఏలూరు : అనునిత్యం విధినిర్వహణలో పని ఒత్తిడితో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఉద్యోగులకు మానసిక ఉల్లాసానికి, శారీరక ఉపశమనానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని నీటిపారుదలశాఖ ఈఈ దేవ ప్రకాష్ చెప్పారు. ఏలూరు అల్లూరి సీతారామ రాజు స్టేడియంలో జలతరంగిణి క్రీడోత్సవ సాంస్కృతిక కార్యక్రమాలు

ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఎన్జీవో అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ జలతరంగిణి క్రీడా మహోత్సవాలను ఏలూరు ఇరిగేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చిలకపాటి దేవ ప్రకాష్ ప్రారంభించారు. రెండు రోజులు జరిగే ఈ క్రీడల్లో క్రికెట్, ఇతర పోటీలకు ఏలూరు, విజయవాడ, ధవళేశ్వరం ఇరిగేషన్ సర్కిల్ ఉద్యోగులు పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా ఈఈ దేవ ప్రకాష్, జలతరంగిణి క్రీడోత్సవ సాంస్కృతిక కార్యక్రమాల కన్వీనర్ చోడగిరి శ్రీనివాస్, పోలవరం కుడి ప్రధాన కాల్వ డిప్యూటీ ఎస్ఈ రాజు మాట్లాడుతూ నిత్యం విధులతో సతమతమవుతున్న ఇరిగేషన్ ఉద్యోగు లకు పని భారం నుంచి ఉపశమనం కలిగించేందుకు జనవరి నెలలో రిపబ్లిక్ డే రోజుకు ముందుగా జలతరంగిణి పేరుతో క్రీడా మహోత్స వాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు రిపబ్లిక్ డే రోజున ఇరిగేషన్ కార్యాలయంలో బహుమతులు ప్రదానం చేస్తామన్నారు.

జాబ్‌మేళాకు 81 మంది హాజరు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ఆంధ్రప్రదేశ్ నైపుణ్య అభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి సంయుక్త కార్యాలయం ద్వారా చేస్తున్న కృషి ఎనలేనిదని ప్రకాశం విద్యాసంస్థల కరస్పాండెంట్ వి. జనార్ధన్‌రావు పేర్కొన్నారు. మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణంలో ప్రకాశం విద్యాసంస్థలలో నైపుణ్య అభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి సంయుక్త కార్యాలయం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాబ్ మేళాలో 81 మంది యువత హాజరు కాగా, 47 మంది వివిధ కొలువులకు ఎంపిక అవడం హర్షణీయమని జనార్ధన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడ్ ప్లస్, వరిగో ఫైనాన్షియల్, అపెక్ ఫైనాన్షియల్, కంపెనీల ప్రతినిధులు, ప్రిన్సిపాల్ హనుమాన్ చౌదరి, జిల్లా ప్లేస్మెంట్ అధికారి కే ప్రవీణ్, కోఆర్డినేటర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

క్యారీబ్యాగ్ కనిపిస్తే చర్యలు

విశాలాంధ్ర -భీమవరం: చిత్తశుద్ధితో ఆచరిస్తేనే ప్లాస్టిక్‌ను నిషేధించడం సాధ్యమవుతుందని జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. భీమవరం పురపాలక సంఘం, స్వచ్ఛంద సేవా సంస్థల వారి ఆధ్వర్యంలో పట్టణ ప్రజలకు ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కార్యక్రమాన్ని త్యాగరాజ భవనంలో నిర్వహించారు. క్యారీబ్యాగ్ కనిపిస్తే జరిమానాలు తప్పవని జేసి హెచ్చరించారు. మున్సిపల్ కమిషనర్ రామచంద్ర రెడ్డి, కంతేటి వెంకటరాజు, రంగసాయి, త్రిమూర్తులు ప్రజలు పాల్గొన్నారు.

చెరువుల అభివృద్ధికి కృషి

విశాలాంధ్ర - జీలుగుమిల్లి : వ్యవసాయాన్ని మెరుగుపరిచేందుకు చెరువుల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు నోరా కౌ జియోస్, ఆమదావ్ తిడియానే, కొమ్ము అనిత లు తెలిపారు .శనివారం జీలుగుమిల్లిలో ఊర చెరువుని ఈ బృందం పరిశీలించి ఆరా తీశారు. చెరువు నుంచి తూముల ద్వారా విడుదలవుతున్న నీరు, తూముల నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులతో సమావేశమై చెరువు అభివృద్ధిపై మాట్లాడారు. ప్రత్యేక నిధులు మంజూరు చేసి చెరువుల అభివృద్ధికి పాటుపడుతున్నట్లు వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షురాలు చిర్రి సుగుణ, మండల వ్యవసాయ అధికారి గంగాధర, ఉద్యాన అధికారి మల్లెమాల, ,నీటి సంఘం మాజీ అధ్యక్షులు, రైతు సిరి శ్రీను రైతులు పాల్గొన్నారు.

చల్లన్నదొరకు బెస్ట్ ఎలక్టోరల్ అవార్డు

విశాలాంధ్ర-కొయ్యలగూడెం : జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కొయ్యలగూడెం మండల తహసీల్దార్ చల్లన్న దొరకు బెస్ట్ ఎలక్టోరల్ అవార్డును చీఫ్ సెక్రటరీ కె. విజయానంద్ చేతుల మీదుగా అందజేశారు. ఓటర్ల జాబితా నవీకరణలో అత్యుత్తమ సేవలందించి నందుకుగాను విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన కార్యక్రమంలో చీఫ్ సెక్రటరీ చేతుల మీదుగా అవార్డు తీసుకున్నారు. ఏలూరు జిల్లాలో ఉత్తమ తాసిల్దారుగా ఎలక్టోరల్ అవార్డు రావడం తనకు మరింత బాధ్యతలు పెంచిందని పేర్కొన్నారు. తహసీల్దార్ చల్లన్న దొరకు అవార్డు రావడంతో కార్యాలయ సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ ఆయనను అభినందించారు.

టి.సి.సి పాస్ సర్టిఫికెట్లకు హాల్ టికెట్లు సమర్పించాలి

విశాలాంధ్ర -భీమవరం టౌన్: సంచాలకులు ప్రభుత్వ పరీక్షల విభాగం ఆంధ్రప్రదేశ్ అమరావతి వారు ఏప్రిల్ 2024 లో నిర్వహించిన టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు (టి.సి.సి.) పరీక్షలకు సంబంధించి డ్రాయింగ్, లోయర్, హైయర్, టైలరింగ్ లోయర్, హైయర్, పరీక్షా ఫలితాలు గతంలో విడుదల చేశారు. ఆపరీక్షలు వ్రాసిన అభ్యర్థులు వారి పాస్ సర్టిఫికెట్లు పొందుటకు సదరు అభ్యర్థి హాల్ టికెట్లు చూపించి జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం భీమవరం నుండి పొందవలసిందిగా జిల్లా విద్యాశాఖాధికారి. ఇ.వి..ఎన్.ఎస్.ఎస్.ఎస్.బి.ఎల్.నారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - జీలుగుమిల్లి : ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని ఓటు హక్కు ప్రాధాన్యతను తెలుసుకోవాలని ఇంచార్జి తహసిల్దారు జి. ఉదయ్ భాస్కర్ సూచించారు. శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించి మానవ హారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని అన్నారు .అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు హక్కును పొందాలని అన్నారు. గ్రామస్తులకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ముగ్గుల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె.వెంకటలక్ష్మి, ఎంఈఓ కె. శ్రీనివాసరావు, సూపరింటెండెంట్లు ఎస్. వెంకటరమణ, కే.మంగతాయారు, వీఆర్వోలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కొయ్యలగూడెం : ఓటర్ల దినోత్సవ సందర్భంగా మండలంలో బోడిగూడెం గ్రామంలో ఓటర్ల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా

గ్రామపంచాయతీ సర్పంచ్ కడకట్ల గడ్డియ్య మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటుహక్కు పొందాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, విద్యార్థిని విద్యార్థులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

టి నరసాపురం: ఓటు వేసే వ్యక్తి ప్రజాస్వామ్యానికి శక్తి అని తహశీల్దార్ టి. సాయిబాబా తెలిపారు.15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద నుండి అంబేద్కర్ సెంటర్

వరకు ర్యాలీగా వెళ్లి మానహారం నిర్వహించి ఓటరు ప్రతిజ్ఞ చేసారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీనియర్ ఓటర్లను సన్మానించి, ముగ్గుల పోటీలు, వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విజేతలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖాధికారి టి రామ్మూర్తి, ప్రధానోపాధ్యాయులు బి ఎల్ స్వామి ఉపాధ్యాయులు ఆర్ వి జి కృష్ణా రావు, కె కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

గణపవరం: ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు ఒక ఆయుధమని ఆ ఓటు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాలని గణపవరం తహసిల్దార్ వైకెవి అప్పారావు అన్నారు. శనివారం గణపవరం శ్రీ చింతలపాటి వరప్రసాద్ మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ ఓటరు దినోత్సవ సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి అధ్యక్షత వహించారు. ఈ

సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ 18 సంవత్సరాల వయస్సు నిండిన యువతి, యువకులు అందరు ఓటరుగా నమోదు కావాలని ప్రజాస్వామ్యంలో అతిపెద్ద పండుగ జాతీయ ఓటర్ల దినోత్సవం అన్నారు. ప్రిన్సిపాల్ నిర్మల కుమారి మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం అతిపెద్ద పాత్ర సామాన్య ప్రజలదన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కును ఉపయోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం సీనియర్ కొత్త ఓటర్లకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పి మధురాజు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గోపాలకృష్ణ (గోపి), వీఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ఎడ్యుకేషనల్ సొసైటీ జూనియర్ కాలేజిలో జంగారెడ్డిగూడెం తహశీల్దార్ ఆధ్వర్యంలో ఓటరు దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా రెవిన్యూ డివిజనల్ అధికారి యం.వి.రమణ పాల్గొన్నారు. నూతన ఓటర్లుకు 'నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను' అను అంశముపై వ్యాసరచన క్విజ్ పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి మెమోటోలు, సర్టిఫికెట్స్ అందజేశారు. 70 సంవత్సరములు పై బడిన ఓటుహక్కు వున్న సీనియర్లను సన్మానించారు. జంగారెడ్డిగూడెం మండలంలో బాగా చేసిన 5గురు బూత్ లెవెల్ ఆఫీసర్లకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం పురస్కరించుకొని పట్టణంలో మానవహారం నిర్వహించారు. అనంతరం రెవిన్యూ డివిజనల్ అధికారి యం.వి.రమణ మాట్లాడుతూ 18 సంవత్సరములు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేయించుకోవాలని

తెలిపారు. జంగారెడ్డిగూడెం తహశీల్దార్ కే.స్లీవ జోజి, శ్రీ వెంకటేశ్వర ఎడ్యుకేషనల్ సొసైటీ జూనియర్ కాలేజి డైరెక్టర్స్ కే.నాగేశ్వరరావు, సింగిరెడ్డి , కాలేజి సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థులను దోపిడీ చేస్తున్న కార్పొరేట్ కాలేజీలు

విశాలాంధ్ర -నూజివీడు : రాష్ట్రంలో ఇంటర్మీడియట్ విద్యార్థులను కార్పొరేట్ కాలేజీలు నిత్యం వేధిస్తున్నాయని యూత్ కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రటరీ గోళ్ళ పవన్ కుమార్ విమర్శించారు. నూజివీడులో ఆయన శనివారం మాట్లాడుతూ ఇంటర్ పరీక్షలు దగ్గర పడుతున్న తరుణంలో విద్యార్థులను వారి చదువులకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు ఫీజులను వసూలు చేసుకోవచ్చనే దుర్మార్గపు ఆలోచన తీరుతో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు వాటి నిర్వహణ యాజమాన్యాలు వ్యవహరించడం దారుణమన్నారు. ఫీజులు చెల్లిస్తేనే ప్రాక్టికల్స్‌కు, పబ్లిక్ పరీక్షలకు అనుమతిస్తామని బకాయి ఫీజులు కట్టకపోతే కళాశాలకు రానివ్వమని అటెండెన్స్ వేయకుండా అడ్డుకుంటామని విద్యార్థులను వారి తల్లిదండ్రులను విద్యా సంస్థల నిర్వాహకులు వేధిస్తున్నారని అన్నారు. విద్యార్థులను శారీరక మానసిక వేదనకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల బలవంతపు ఫీజు వసూళ్ల బెదిరింపుల ధోరణిపై ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారులు చట్టపరమైన చర్యలు చేపట్టాలని కోరారు. లేనిపక్షంలో విద్యార్థుల పక్షాన విద్యాసంస్థలను, బోర్డు కార్యాలయాలను జాతీయ యూత్ కాంగ్రెస్ ఆంధ్రప్రదేశ్ తరపున ముట్టడిస్తామని హెచ్చరించారు.

ఏపీ విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర -భీమవరం: విద్యుత్ మీటర్ రీడర్సుకు ప్రతి నెల వేతనాలు ఎస్క్రో అకౌంట్ను ప్రారంభించాలని విద్యుత్‌శాఖ ఎస్.ఇ ఆలపాటి రఘునాథ్‌బాబును విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు కోనాల భీమారావు కోరారు. ఏఐటియుసి అనుబంధ సంఘమైన ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ 2025 క్యాలెండర్ను శనివారం విద్యుత్ శాఖ ఎస్ఇ ఆలపాటి రఘునాథ్‌బాబు, కోనాల భీమారావు, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు పి. జాకబ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భీమారావు మాట్లాడుతూ విద్యుత్ మీటర్ రీడర్స్ ఎనలేని సేవలందిస్తున్నారన్నారు. విద్యుత్ రీడర్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. కార్యక్రమంలో చేతివృత్తుల సంఘం జిల్లా కన్వీనర్ ఎం.సీతారాంప్రసాద్, విద్యుత్ మీటర్ రీడర్సుకు జిల్లా ఉపాధ్యక్షులు పి.జాకబ్, శ్రీనివాసరావు, రఘునాధరావు, నర్సిం గం, శ్రీనివాసరావు, చింతయ్య, ఆదారి నర్సింహమూర్తి, కె.బాలాజీ, రఘురామ్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం : 36వ జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు సందర్భంగా తాడేపల్లిగూడెం రవాణా శాఖ కార్యాలయం వద్ద కడకట్లలో శనివారం జరిగిన సమావేశంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ డి. సురేంద్ర సింగ్ నాయక్ మాట్లాడారు. ఆటో డ్రైవర్లు మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లు పాల్గొన్నారు. తప్పు తాగి వాహనాలు నడపకుండా ప్రయాణికులకు అసౌకర్యం కలిగించకుండా గమ్యం చేరేందుకు జాగ్రత్తగా ఉండాలని, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించాలని, ఆదర్శ డ్రైవర్లుగా నిలవాలని పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ముందు జాగ్రత్తలు అవసరమన్నారు.

CHANGE OF NAME

I, Tadi Daiva Aseerwadam, W/o **Tadi Rajendra Prasad,** resident address 1-33, Vempadu, Kalla Mandal, WG Dist, AP, 534206, have changed my name from **Tadi Adi Radhamma (Old Name) to Tadi Daiva Aseerwadam (New Name).** Henceforth, all my documents and correspondence will continue with my new name **Tadi Daiva Aseerwadam.**

ఘనంగా ఓటర్ల దినోత్సవం

విశాలాంధ్ర - జగ్గంపేట : 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు ఓటరుగా నమోదు కావాలని జగ్గంపేట తహసీల్దార్ జెవిఆర్ రమేష్ పిలుపునిచ్చారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని శనివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి నిర్వహించారు. తొలుతగా సీనియర్ ఓటర్లను తహసీల్దార్ కార్యాలయంలో సన్మానించారు. అనంతరం హైస్కూలు నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి, అక్కడ మానవహారంగా ఏర్పడి ఓటరు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువకులు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ నాగేశ్వరరావు, ఆర్ఐ శ్రీనివాస్, విఆర్ఓలు, రెవిన్యూ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటును సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - కాట్రేనికోన : ప్రజా స్వామ్యంలో ఓటు వజ్రాయుధం వంటిదని దానిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కాట్రేనికోన తహసీల్దార్ పి సునీల్ కుమార్ కోరారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా స్థానిక సిద్ధార్థ డిగ్రీ కళాశాల నందు నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రజా స్వామ్యంలో ఓటు చాలా విలువైనదని, దాని పవిత్రతను అందరూ కాపాడాలని పిలుపునిచ్చారు. అనంతరం డిగ్రీ కాలేజీ నుంచి కాట్రేనికోన గేట్ సెంటర్ వరకూ ఫ్లెక్సీలు, ప్లకార్డులతో "ఓటు హక్కు-జన్మ హక్కు, ఓటుకు నోటు-ప్రజా స్వామ్యంకు చేటు 'వంటి నినాదాలు చేస్తూ గేట్ సెంటర్‌కు చేరుకొని మానవహారం నిర్వహించారు. ఆర్ఐ జి సత్యవేణి, సెక్రటరీ ఎం నాగరాజు, అధ్యాపకులు ఎం సతీష్, కె రవి, ఏ శ్రీనివాస్, వెంకట కృష్ణ, శ్రీను బాబు, విఆర్ఓలు వెంకటేశ్వర రావు, కళ్యాణ్ సింగ్, సుష్మ, జూనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పెద్దాపురం మండలంలో...

విశాలాంధ్ర - పెద్దాపురం : పెద్దాపురం మండలం దివిలి గ్రామంలో కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో నేషనల్ ఓటర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ బీ శ్రీనివాస్ మాట్లాడుతూ ఓటు అనేది మనకు రాజ్యాంగం కల్పించిన హక్కు అని ప్రజాస్వామ్యాని పరిరక్షించాలన్న, రాజ్యాంగ విలువలు కాపాడాలన్న సరైన నాయకులను చట్ట సభలకు పంపించాలన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్క యువతి, యువకులు తప్పనిసరిగా ఓటును నమోదు చేసుకోవాలని తెలియ జేసారు. అనంతరం కళా శాల విద్యార్థిని, విద్యార్థులు కళాశాల అధ్యాపక బృందం కలిసి ఓటు పై అవగాహన కల్పిస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

ఉచిత హోమియో వైద్య శిబిరం

విశాలాంధ్ర - సీతానగరం: అహ్మదీయ ముస్లిం కమ్యూనిటీ ఆధ్వర్యంలో ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించారు. శనివారం మండలంలో గల వంగలపూడి గ్రామ పంచాయతీలో అంతర్జాతీయ అహ్మదీయ ముస్లిం కమ్యూనిటీ ఆధ్వర్యంలో అన్ని రకాల దీర్ఘకాలిక రోగాలకు, కరోనా వ్యాక్సిన్ దుష్ప్రభావాలను నివారించడానికి ఉచిత హోమియోపతి మందులను పంపిణీ చేశారు. ఈ మెడికల్ క్యాంపులో అనుభవం కలిగిన డాక్టర్ షేక్ సైడ్ అహ్మద్ రోగులను పరీక్షించి, ఉచితంగా మందులను అందించారు. ఈ క్యాంపు కమ్యూనిటీ జిల్లా ఇన్చార్జ్ ముహమ్మద్ సిరాజ్, కమ్యూనిటీ సభ్యుల సహకారంతో గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలో వంగలపూడి, సింగవరం గ్రామాల ప్రజలకు ఉచిత హోమియోపతి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భాస్కర రావు అన్నపూర్ణ, కమ్యూనిటీ జిల్లా సభ్యులు నూరుల్ ఇస్లాం శాఖ భారతదేశ ప్రజా సంబంధాల అధికారి సజీల్‌గోరి, కమ్యూనిటీ రాష్ట్ర ప్రజా సంబంధాల అధికారి జావిద్, వంగలపూడి మసీదు అధ్యక్షుడు షేక్ ఖాసిం ఫారూఖ్ తదితరులు పాల్గొన్నారు.

కడియంలో ఓటర్ దినోత్సవం

విశాలాంధ్ర - కడియం : కడియం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, రెవెన్యూ, పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ ఓటర్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ శ్రీమతి మోసిగండి సత్యవతి, ఉప సర్పంచ్ వెలుగుబంటి రఘురాం జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్ మాట్లాడుతూ 1950 జనవరి 25న భారత ఎన్నికల కమిషన్ ఏర్పడిన రోజునే జాతీయ ఓటర్ దినోత్సవంగా జరుపుకుంటున్నామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మహాలక్ష్మి . పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు గొల్లపల్లి సత్యనారాయణ, బి సువర్ణవేణి, ఎం డేవిడ్, వీరబాబు, శ్రీ వెంకటదుర్గ, రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

మానవతా సంస్థకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండలం పల్లంట్ల మానవతా సంస్థకు రాజమహేంద్రవరం కు చెందిన ఎంవీఎస్ ప్రసాద్ లక్ష రూపాయలు విలువ చేసే ఆక్సిజన్ కాన్సెంట్రేటర్ అందజేశారు. పల్లట్లలో మానవతా సంస్థ కార్యాలయంలో శనివారం రాష్ట్ర మానవతా సంస్థ కన్వీనర్ బలుసు సత్యనారాయణకు దాత ఎంవీఎస్ ప్రసాద్ అందజేశారు. ఈ సందర్భంగా బలుసు సత్యనారాయణ మాట్లాడుతూ దేవరపల్లి మండల మానవతా సంస్థకు 8 ఫ్రెజర్లు ఉన్నాయని ఇదేవిధంగా శాంతి రథం తో సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కాన్సన్ట్రేటర్ రోగులకు అవసరమైనప్పుడు ఆక్సిజన్ అందిస్తుందని తెలిపారు. దాత ఎంవీఎస్ ప్రసాద్ బలుసు సత్యనారాయణ కృతజ్ఞ తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవతా సంస్థ డైరెక్టర్ కూచిపూడి సత్యనారాయణ ఆచంట సుభాష్ చంద్రబోస్ బ్రదర్ డేవిడ్ కరుటూరి పానయ్య జీవిస్సార్ రెడ్డి బలుసు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విద్యాశాఖ పనితీరుపై ఆర్డీవో సమీక్ష

విశాలాంధ్ర - గండేపల్లి : మండల విద్యాశాఖ కార్యాలయాన్ని ఆర్డీవో కె రమణి శనివారం సందర్శించారు. గండేపల్లి మండలంలోని మండల విద్యాశాఖాధికార్లు, క్లస్టర్ ప్రధానోపాధ్యాయులతో మండల విద్యాశాఖ పనితీరుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో ఉపాధ్యాయులు హాజరు, విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజన పథక అమలు తీరు. పరీక్షల నిర్వహణ తదితర అంశాలను ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాతి బుజ్జి, ఎమ్మార్వో ఆర్ శ్రీనివాస్, ఎంఈఓ కె హెచ్ నాయక్, కె వెంకటరెడ్డి, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్యసేవలకు కృషి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కొత్తపేట : పేదలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. కొత్తపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో శనివారం జరిగిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే సత్యానందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్యేగా ఉండగా ఆసుపత్రిని ఏ విధంగా అభివృద్ధి చేశానో మరలా అదే విధంగా ఆసుపత్రిని అభివృద్ధి చేసి పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. గత ప్రభుత్వ నిర్వాకంతో 70 పడకల ఆసుపత్రి 50 పడకల ఆసుపత్రిగా మారడం బాధాకరం అని, మరలా ఈ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా మార్చేందుకు తగు చర్యలు తీసుకుంటామని వివరించారు. అలాగే నూతనంగా ఏర్పాటైన ఈ కమిటీ ఆసుపత్రి అభివృద్ధికి, మెరుగైన వైద్య సేవలు అందించడానికి నిరంతరం కృషి చేయాలని సూచించారు. ఈ ప్రక్రియలో భాగంగా ఆసుపత్రికి వచ్చే రోగుల అవసరార్థం అవసరమైన వసతులు కల్పించేందుకు దాతల నుంచి అయిదు లక్షల రూపాయల విరాళాలు సేకరించి ఇస్తానని ఎమ్మెల్యే ప్రకటించారు. వాటిని తగు అవసరాలకు అనుగుణంగా ఖర్చు చేయాలని అలాగే ఎవరైనా దాతలు ముందుకు వచ్చి తగు సహాయం చేస్తామంటే తమను సంప్రదించాలని కోరారు. అలాగే నేటి సమావేశ తీర్మానంలో పొందుపరిచిన అంశాలను ఆమోదిస్తున్నామని తెలిపారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు.

మెప్మా అర్బన్ మార్కెట్ ప్రారంభం

విశాలాంధ్ర - కాకినాడ : మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకాలకు సంబంధించి ప్రతి నెలా ఏర్పాటు చేసే మెప్మా అర్బన్ మార్కెట్‌ను కాకినాడ నగరంలో శనివారం ఉదయం ప్రారంభించారు. కాకినాడ నగరంలోని ఆనంద భారతి గేట్ వెలుపల ఈ ప్రదర్శన ఏర్పాటు చేశారు. నగరంలోని అనేక మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన పలు ఉత్పత్తులను ప్రదర్శనగా ఉంచారు. ఈ ప్రదర్శనను టీపీఆర్వో కె శైలజ, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ డి వెంకట్రాజు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మెప్మా సీఓలు, సెల్లర్ పాయింట్ డీఆర్పీ అమృత కల్యాణి, ఆర్పీలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు. నగర ప్రజలు ఈ అర్బన్ మార్కెట్‌ను సందర్శించి మహిళా స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహించాలని నిర్వాహకులు కోరారు.

పరిసరాల పరిశుభ్రత

విశాలాంధ్ర - జగ్గంపేట : జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి ఇచ్చిన వార్నింగ్‌తో అధికారులు శనివారం ఉదయాన్నే కార్యాలయాలకు వచ్చి ఆఫీస్ పరిసరాలను శుభ్రపరిచారు. గత బుధవారం జిల్లా కలెక్టర్ జగ్గంపేట మండలంలో పర్యటించారు. స్థానిక పశు వైద్యశాలను పరిశీలించిన ఆయన ఆ పరిసరాల్లోను, ఆ ప్రక్కనే ఉన్న విద్యాశాఖ కార్యాలయంలోను ఉన్న తుప్పలను చూసి మూడోవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో పరిసరాలను ఎందుకు శుభ్రపరచలేదని మండిపడ్డారు. ఈ మేరకు ఎమ్ఈఓకు షోకాజ్ నోటీసులు ఇచ్చారు. దీంతో ఉదయాన్నే ఆయన తన సిబ్బందితో కార్యాలయానికి చేరుకుని తుప్పలను శుభ్రపరిచారు. అలాగే వెటర్నరీ ఏడి తాతయ్యా ఆసుపత్రి పరిసరాలను శుభ్రం చేయించారు. వీటిని ఎంపిడిఓ ఏవిఎస్ చంద్రశేఖర్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కాట్రావులపల్లి పశు వైద్యాధికారి వినోద్, ఉపాధి హామీ ఎపిఓ కృష్ణం రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళ వసతి గృహం ప్రారంభం

విశాలాంధ్ర - కొత్తపేట : కొత్తపేటలోని విశ్వకవి వేమన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్మించిన మహిళా వసతి గృహాన్ని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు. యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ నుండి రూ.60 లక్షల నిధులతో నిర్మించిన ఈ వసతి గృహ భవనానికి పూర్తి స్థాయి వసతులు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు ఉత్తమ జిల్లా ఎన్నికల అధికారి అవార్డు

విశాలాంధ్ర - కాకినాడ : రాష్ట్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో శనివారం విజయవాడ తుమ్మలపల్లి కళా క్షేత్రంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ చేతుల మీదుగా కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ ఉత్తమ ఆర్వో అవార్డు స్వీకరించారు. అదేవిధంగా కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లిబాబు, కాకినాడ అర్బన్ తహశీల్దార్ జితేంద్రలు జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుంచి అవార్డులను స్వీకరించారు.

జాతీయ ఓటర్ల దినోత్సవం

విశాలాంధ్ర - ఆలమూరు : మండలంలోని సూర్యరావుపేట గ్రామంలో రెవెన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో శనివారం 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మండల డిప్యూటీ తాసిల్దార్ టి సుబ్బరాజు పాల్గొని ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు విలువ గురించి తెలుసుకొని ఎన్నికలలో ఓటును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థులకు, మహిళలకు వ్యాసరచన, ముగ్గుల పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు.ట గ్రామ సర్పంచ్ చింతపల్లి వెంకటలక్ష్మి, కూటమి నాయకులు కాలా సాయిబాబు, కాలా ప్రసాద్,కాలా జయరాజు, పంచాయతీ కార్యదర్శి హరే రామ్, విఆర్‌ఓ పి సుజాత, మహిళా పోలీస్ వి భార్గవి, సచివాలయం,హెల్త్ సిబ్బంది, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సర్టిఫికెట్స్ పడిపోయినవి

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం గంటి గ్రామానికి చెందిన **కుసుమే శ్రీ కనక మహాలక్ష్మి w/o నాగరాజు** అను నేను **10-01 -2025** న ఆటోలో **ఉదయం 11 గంటలకు** కొత్తపేట జిరాక్స్ నిమిత్తం నా ఆ యొక్క సర్టిఫికెట్స్ ఆఫ్ రిజిస్ట్రేషన్ నర్స్ అండ్ మిడ్ వైఫ్ సర్టిఫికెట్‌ను కవర్లో పెట్టుకుని బయలుదేరి వస్తుండగా ఆటో దిగి జిరాక్స్ సెంటర్‌కు వెళ్లి చూసేసరికి నా సర్టిఫికెట్స్ ఉన్న కవరు కనబడలేదు నా సర్టిఫికెట్స్ గాలించగా ఆచూకీ తెలియలేదు దొరికినవారు. ఈ క్రింది అడ్రస్సును సంప్రదించవలెను.

కే ఎస్ కె మహాలక్ష్మి, W/o నాగరాజు.
D.No 3- 47/85.
గంటి, కొత్తపేట మండలం,
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్ : 998930 69 26

డాక్యుమెంటు పోయినది

తూర్పుగోదావరి జిల్లా, గోపాలపురం మండలం, గోపాలపురం గ్రామానికి చెందిన **లింగాల వెంకట నాగలక్ష్మి, భర్త వెంకట కొండయ్య** అను నాకు ది. **05-03-2001** సం॥ నందు నెంబరు **226/ 2001** గల ఇంటి డాక్యుమెంటు తాళ్ళపూడి మండలం, వేగేశ్వరపురం సబ్ రిజిష్టారు కార్యాలయము నందు రిజిష్టరు చేసియున్నాను. ఇటీవల డాక్యుమెంటును జిరాక్సు తీయించుకొనుటకు స్థానిక జిరాక్స్ సెంటర్‌కు వెళ్ళి జిరాక్స్ తీయించుకొని ఇంటికి వచ్చేసరికి డాక్యుమెంటు పోయినట్లు గుర్తించి దానిని వెళ్ళి వెతకగా దొరకలేదు. పై నెంబరు గల డాక్యుమెంటు ఎవరికైనా దొరికిన యెడల క్రింది సెల్ నెంబరుకు తెలిపి అందించగలరని కోరుతున్నాను. సెల్ నెం. **9441391476.**

లింగాల వెంకట నాగలక్ష్మి, భర్త వెంకట కొండయ్య
గోపాలపురం

ఓటు హక్కు సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - కొత్తపేట : మన భవిష్యత్తును నిర్ణయించే ఓటు మన చేతిలోని ఆయుదమని దాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక విశ్వకవి వేమన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే సత్యానందరావు, ఆర్డీవో శ్రీకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ ఓటుకు మించిన ఆయుధం మరొకటి లేదన్నారు. అనంతరం అధిక సార్లు ఓటు హక్కు వినియోగించుకొన్న సీనియర్ సిటిజన్, కష్ట పరిస్థితులలో సైతం ఓటును వినియోగించుకున్న దివ్యాంగులను ఎమ్మెల్యే సత్యానందరావు, ఆర్డీఓ శ్రీకర్ దుశ్శాలువాలతో సత్కరించారు. కూటమి నాయకులు, పాల్గొన్నారు.

జాతీయ ఓటరు దినోత్సవం

విశాలాంధ్ర - జగ్గంపేట : స్థానిక ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డి చెన్నారావు ఆధ్వర్యంలో శనివారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించారు. ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని అధ్యాపకులు విద్యార్థులు ర్యాలీ, మానవహారం, ఓటరు ప్రతిజ్ఞ చేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సిహెచ్ బాలరాజు, ఐక్యూఏసి కో-ఆర్డినేటర్ పివివి సత్యానారాయణ, అకడెమిక్ కో-ఆర్డినేటర్ పి విశ్వేశ్వర్, అధ్యాపకులు వి మల్లికార్జున శర్మ, డి సత్యలత, సిహెచ్ ఝాన్సీరాణి, వి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం, సూరంపాలెంలో ఆదిత్య ఫార్మసీ కాలేజీలో రోడ్ సేఫ్టీ, ఫిర్యాదు పరిష్కారం, యాంటీ-ర్యాగింగ్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ అతిథులుగా పత్తిపాడు జేసీజే కోర్టుప్యానల్ అడ్వకేట్, దేవి అవసరాల, యల్లసావరం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, కిషోర్ అవసరాల, హాజరయ్యారు. ఈ సందర్భంగా దేవి అవసరాల విద్యార్థులకు ర్యాగింగ్, చట్టపరమైన పరిణామాలు, మాదకద్రవ్య దుర్వినియోగం, మహిళల అక్రమ రవాణా వంటి ముఖ్యమైన అంశాలపై విలువైన సమాచారం అందించారు. కిషోర్ అవసరాల రోడ్ సేఫ్టీపై ఉపయోగకరమైన సూచనలు ఇచ్చి, ప్రమాదాలను నివారించడానికి ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ఎంత ముఖ్యమో వివరించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డాక్టర్ డి సతీష్ కుమార్, యాంటీ-ర్యాగింగ్ కమిటీ కో-ఆర్డినేటర్ ప్రశాంతి, ఫిర్యాదు పరిష్కారం సెల్ కోఆర్డినేటర్. వి స్వరూప, సుజియా, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో ఆదిత్య యాజమాన్యం తరపున ముఖ్య అతిథులను సత్కరించారు.

పశు వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - ఆలమూరు : రాష్ట్ర ప్రభుత్వం రైతన్నలకు, పశు పోషకులకు అండగా నిలుస్తూ ఏర్పాటు చేస్తున్న పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆలమూరు పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డా ఎల్ అనిత వ్యాఖ్యానించారు. చింతలూరులో శనివారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పశు ఆరోగ్య శిబిరాన్ని సర్పంచ్ మార్గాని కరుణ, ఆలమూరు నీటి సంఘం అధ్యక్షులు వైట్ల గంగరాజు, సీనియర్ టీడీపీ నాయకులు వైట్ల శేష బాబు, చింతలూరు జనసేన అధ్యక్షులు దేశాబత్తుల సత్యనారాయణ ప్రారంభించారు. గుమ్మిలేరు పశువైద్యులు డా సుభాష్ చంద్ర, చింతలూరు పశు వైద్యాధికారి రామకృష్ణలు పశువులకు నట్టల నివారణ మందులు వేశారు. . ఈ కార్యక్రమంలో పశు వైద్యసహాయకులు ప్రకాష్, మహేష్, రమేష్, గ్రామ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

సంపూర్ణ ఆర్యోగానికి భాగస్వాములు కావాలి

విశాలాంధ్ర- కొవ్వూరు : సంపూర్ణ ఆరోగ్య సమాజాన్ని నిర్మించడంలో అందరూ భాగస్వాములు కావాలని 9వ అదనపు జిల్లా జడ్జి ఎం అనురాధ తెలిపారు. శనివారం కొవ్వూరు కోర్టు ఆవరణలో మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. దంత, కంటి,జనరల్ వైద్యు నిపుణులచే వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను పంపిణీ చేశారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సాయి కృష్ణ, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి జి వి ఎల్ సరస్వతి, ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కె నాగలక్ష్మి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు చలపతిరావు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు

రూ. 30 లక్షల విలువైన సొత్తు చోరీ

విశాలాంధ్ర - రాజోలు : రాజోలు సత్తిరాజు వీధిలో భారీ చోరీ జరిగింది. తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగలు చొరబడి బంగారం, వెండి,నగదు దొంగిలించారు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాజోలు సత్తిరాజు వీధిలో నివాసం ఉంటున్న రిటైర్డ్ ఉపాధ్యాయుడు గెల్లి బాపన్న గుప్త ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల నిమిత్తం కుటుంబ సభ్యులతో కలసి ఈనెల 20న అన్నవరం వెళ్ళారు. 24న శుక్రవారం పని మనిషి ఇల్లు శుభ్రం చేసేందుకు గేటు తీయగా ఇంటి తలుపులు పగుల గొట్టి ఉన్నట్లు గుర్తించి ఇంటి యజమానికి సమాచారం అందించింది. వారు శుక్రవారం రాత్రి పోలిసులకు ఫిర్యాదు చేశారు. తలుపులు బద్దలగొట్టి లోపల ఉన్న ఇనుప పెట్టెలో 45 కాసుల బంగారం, ఐదు కేజీల వెండి, 30 వేలు నగదు దొంగిలించారని ఇంటి యజమాని గుప్తా పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఘటనా స్థలాన్ని రాజోలు సీఐ నరేష్ కుమార్, ఎస్ఐ బి రాజేష్ కుమార్ పరిశీలించారు. క్లూజ్ టీమ్, డాగ్ స్క్వేడ్‌ను రప్పించి ఆధారాలు సేకరించారు. దొంగలు ప్రహరీ గోడ దూకి లోపలికి ప్రవేశించారని దొంగతనం చేసి అక్కడినుండి మాతాజీ ఆశ్రమం వైపు వెళ్లినట్లు డాగ్ స్క్వేడ్ కదలికల బట్టి పోలీసులు నిర్ధారణకు వచ్చారు.

చలమయ్యను పరామర్శించిన ప్రముఖులు

విశాలాంధ్ర - ఏలేశ్వరం : ఇటీవల అనారోగ్యానికి గురైన టీడీపీ నాయకుడు, 9వ వార్డు కౌన్సిలర్ అలమండ చలమయ్యను శనివారం పలువురు రాజకీయ ప్రముఖులు ఆయన ఇంటి వద్ద కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మెదడుకు శస్త్ర చికిత్స చేయించుకుని తన నివాసంలో విశ్రాంతిలో ఉన్న చలమయ్యను తొలుత ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా కలిసి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. చలమయ్య త్వరగా కోలుకొని నగర పంచాయతీ ప్రజలకు సేవలు అందించాలని ఆమె ఆకాంక్షించారు. ఆమె వెంట ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి), టిడిపి నాయకులు జ్యోతుల పెద్దబాబు, సూతి బూరయ్య కౌన్సిలర్లు బొద్దిరెడ్డి గోపి, మూది నారాయణస్వామి తదితరులు ఉన్నారు. తదుపరి మాజీమంత్రి ముద్రగడ పద్మనాభరెడ్డి, వైయస్సార్సీపి ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు అలమండ చలమయ్య నివాసానికి చేరుకుని పలకరించారు. ముద్రగడ వెంట వైసిపి మండల నాయకులు శిడగం వెంకటేశ్వరరావు, బదిరెడ్డి గోవింద్, సుంకర రాంబాబు, సామంతుల సూర్య కుమార్, జువ్విన వీర్రాజు, ఇజనగిరి ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.

ఓటు బలమైన ఆయుధం

విశాలాంధ్ర - కాకినాడ : స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్, కాకినాడ ఐడిఏ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈ విఎల్ నాయుడు తెలిపారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ఆదిత్య డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన పెంపొందించాలనే ఉద్దేశంతో 'మన ఓటు- మన బాధ్యత' అనే నినాదంతో రంగోలి పోటీలు, ఓటు ప్రాముఖ్యత అనే అంశంపై వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. ఆసక్తికరమైన రంగవల్లికలతో అవగాహన పెంపొందించే ముగ్గులు వేశారు. ఈ సందర్భంగా అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈ విఎల్ నాయుడు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు బలమైన ఆయుధమని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాకినాడ ఐడిఏ కార్యదర్శి డాక్టర్ అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటును వినియోగించుకోవాలని అన్నారు. పోటీల విజేతలకు ప్రశంస పత్రాలను మరియు జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ఎస్ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐడిఏ సభ్యులు డాక్టర్ యెరూష కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, క్యాంపస్ ఇంచార్జ్ మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు తేజేశ్వరరావు, ఐ గౌరీ ప్రియ, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యక్తి మిస్సింగ్ కేసు నమోదు

విశాలాంధ్ర - కరప : కరప మండలం పెదకొత్తురు గ్రామానికి చెందిన బళ్ల సూర్యనారాయణ 20న పొలంలో నారు తీయడానికి అని సూర్యనారాయణ తన యొక్క మోటారు సైకిల్‌పై ఇంటి దగ్గర నుంచి బయలుదేరి వెళ్ళినట్లు తిరిగి రాలేదని సూర్యనారాయణ భార్య ఫోన్ చేసి సూర్యనారాయణ బావ మరిదికి మడికి శివ శంకర్‌కి చెప్పగా అతని గురించి వెతుకగా ఎటువంటి ఆచూకీ లభించలేదని మడికి శివ శంకర్ ఇచ్చిన రిపోర్ట్‌పై కరప ఎస్సై సునీత కేసు నమోదు చేసి దర్యాప్తు చేయుచున్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకం

విశాలాంధ్ర - సీతానగరం: ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వినియోగం చాలా కీలక మైన పాత్ర పోషిస్తుంది అని మండల తహసిల్దార్ ఏ శ్రీనివాస్ అన్నారు. శనివారం సీతానగరం గ్రామంలో గల పువ్వాడ సత్యమాంబ మెమోరియల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని తహసిల్దార్ శ్రీనివాస్ అధ్యక్షతన విద్యార్థులకు వ్యాస రచన, ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికలు ఐదు సంవత్సరాలకు ఒకసారి వస్తాయని, ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకుని మంచి నాయకుల్ని ఎన్ను కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి టి సునీత, ఈ ఓ పి ఆర్డి కె వి ఎస్ ఎస్ ఎస్ మూర్తి, ఎస్ ఐ రామ్ కుమార్, ప్రధాన ఉపాధ్యాయులు, వి ఆర్ ఓ భులక్ష్మి, అఖిల్, గంగరాజు, ఉపాధ్యాయులు సతీష్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర-దేవరపల్లి: ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకుని ఓటును వినియోగించుకోవాలని దేవరపల్లి డిప్యూటీ తహసీల్దార్ ఎం శ్రీనివాస్ ఎస్ ఐ వి సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా శనివారం దేవరపల్లి బిహెచ్ఎస్ ఆర్ అండ్ వి ఎల్ ఎం డిగ్రీ అంటే పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు కళాశాల నుండి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీనిర్వహించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న డిప్యూటీ తహసీల్దార్ ఎం శ్రీనివాస్ , పంచాయతీ కార్యదర్శి ఎన్ రవికిషోర్, వీఆర్వోలు పి పండు బాబు, కామాక్షి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జేగురు పాడులో..

విశాలాంధ్ర - కడియం : ఓటు అనేది మనకు రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కు అని జేగురుపాడు సర్పంచ్ వై సతీష్ చంద్ర స్టాలిన్ అన్నారు. కడియం మండలం జేగురుపాడు గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ స్టాలిన్ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ దినో త్సవం ఘనంగా నిర్వహించారు. ఉప సర్పంచ్ పాతూరి రాజేష్, కార్య దర్శి అయినవిల్లి శ్రీనివాస్, ఎంపీటీసీ నాగిరెడ్డి రామకృష్ణ, పలువురు పంచాయతీ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

దేశ దశ దిశ నిర్ణయించేది ఓటే

విశాలాంధ్ర - నిడదవోలు : దేశం యొక్క భవిష్యత్తును నిర్ణయించేది ఓటేనని, ఓటు మన హక్కుఅని పట్టణ ఎస్ఐ శోభన్ కుమార్ అన్నారు. నిడదవోలు స్థానిక మహిళా డిగ్రీ కళాశాలలో ఓటరు దినోత్సవాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రుద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు. తహసీల్దార్ నాగరాజు నాయక్ మాట్లాడుతూ యువత చేతిలో వజ్రాయుధం ఓటేనన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీనారాయణ(ఎఫ్ఏసి), మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రుద్ర, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

యానాంలో...

విశాలాంధ్ర - యానాం : కేంద్రపాలిత ప్రాంతమైన యానాంలో జాతీయ ఓటర్ల దినోత్సవం ఎన్నికల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరిపాలనాధికారి మునిస్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 18 సంవత్సరాలు నిండి ఓటు హక్కుకి దరఖాస్తు చేసుకున్న వారికి ఓటు గుర్తింపు కార్డులను అందజేశారు. క్విజ్ పోటీలలో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదల ఆర్థికాభివృద్ధే లక్ష్యం

విశాలాంధ్ర - గోపాలపురం/ నల్లజర్ల : దారిద్ర రేఖ దిగువన ఉన్న నిరుపేదలకు ఆర్థిక అభివృద్ధిని పెంపొందించడమే లివింగ్ శాక్రిఫైస్ మినిస్ట్రీస్ ఉద్దేశ్యమని ఆ సంస్థ డైరెక్టర్ ఎం దేవసహాయం తెలిపారు. మండలంలోని సుభద్రపాలెం గ్రామంలో 12 మంది మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమం స్థానిక సేవకుడు కే. మాణిక్యం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా విచ్చేసిన డైరెక్టర్ దేవ సహాయం మాట్లాడుతూ పేదరికంలో ఉన్న నిరుద్యోగ మహిళ యువత ఆర్థిక అభివృద్ధిలో భాగస్వామి అయి తన కుటుంబానికి తోడుగా ఉండటమే లక్ష్యంగా టైలరింగ్‌లో ఆరు నెలల పాటు శిక్షణ ఇప్పించి అనంతరం ఉచితంగా కుట్టు మిషన్‌తో పాటు విలువైన ఆరు నెలల కోర్స్ పూర్తి చేసిన సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగిందన్నారు. ముఖ్యఅతిథి తెలుగుదేశం పార్టీ మాజీ మండలాధ్యక్షుడు ఏలేటి సత్యనారాయణ జెడి మాట్లాడుతూ మహిళాభివృద్ధికి సహకరిస్తూ మరెన్నో ఇతర సామాజిక కార్యక్రమాలు అందిస్తున్న సంస్థ డైరెక్టర్ దేవ సహాయము సేవలు అభినందనీయమని తెలిపారు. స్థానిక టీడీపీ నాయకుడు బుర్ర వీర వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ మహిళల అభివృద్ధికి అండదండలుగా ఉంటామన్నారు. సంస్థ కార్యదర్శి ప్రేమ దేవ సహాయం మహిళ ఉద్దేశించి మాట్లాడారు. ముందుగా కుట్టు ట్రైనింగ్‌లో శిక్షణ పొందిన వారి అభిప్రాయాలను తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంగ్రకోట శ్రీనివాసరావు, సంస్థ ప్రోగ్రాం కోఆర్డినేటర్ రవికుమార్. భీమడోలు సాంసన్, అల్లూరి రాజేష్ పెనుమాక ప్రేమానందం, పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలు నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

విశాలాంధ్ర - నిడదవోలు : ఒక్క రోడ్డు ప్రమాదం ఎన్నో కుటుంబాలను రోడ్డున పడేస్తాయని, ప్రమాదాలను నివారించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎస్సైలు శోభన కుమార్, అన్నారు. నిడదవోలు స్థానిక రోటరీ క్లబ్ నందు పట్టణ పోలీస్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ నాయకులు, ఓనర్స్, డ్రైవర్స్ కు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న పట్టణ ఎస్సై శోభన కుమార్, రెండవ ఎస్సై పరమాంస మాట్లాడుతూ సీట్ బెల్ట్ పెట్టుకోవడం, హెల్మెట్ ధరించడంతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణకు నియమాలను పాటించాలన్నారు. వేగం కన్నా ప్రాణం మిన్న అని, మీకోసం ఒక కుటుంబమే ఎదురుచూస్తూ ఉంటుందని ప్రతి ఒక్కరూ భావించినప్పుడే రోడ్డు ప్రమా దాలను నివారించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు,ఓనర్స్, డ్రైవర్ తదితరులు పాల్గొన్నారు.

సమాజాన్ని చైతన్యపరిచే వ్యక్తి ఖండవల్లి

విశాలాంధ్ర - రాజానగరం : బడుగు బలహీనవర్గాలను చెందిన అందర్నీ ఒక తాటిపైకి తీసుకువస్తు సమాజాన్ని చైతన్యపరుస్తున్న వ్యక్తి ఖండవల్లి లక్ష్మి అని రుడా ఛైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి అన్నారు. ఆల్ ఇండియా షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం(ఏఐఎస్సిఆర్పిఎస్) రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షులుగా ఖండవల్లి లక్ష్మి నీ నియమిస్తూ ఉత్తర్వులు అందించారు.దీనిలో భాగంగా మండలంలోని దివాన్ చెరువు గ్రామంలో జరిగిన అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరైన రుడా ఛైర్మన్ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు సమానంగా ఉండాలంటే మౌలిక వసతులు, స్థితిగతులు సమానంగా ఉండవనీ,అటువంటి వారిని చైతన్య పరిచేందుకు ప్రతి గ్రామంలో స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కోరారు. ఏఐఎస్సిఆర్పిఎస్ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షులుగా ఖండవల్లి లక్ష్మి మాట్లాడుతూ తన పై ఉన్న నమ్మకంతో తన భుజస్కందాలపై పెట్టిన బాధ్యతలకు న్యాయం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంగిశెట్టి చంటిబాబు, ఏఐఎస్సిఆర్పిఎస్ జాతీయ కార్యదర్శి డాక్టర్ అందే శ్యాం,తెలుగు యువత జిల్లా అధ్యక్షులు కందుల బాబు రాయుడు,మాజీ ఎంపీపీ బచ్చు ప్రసాద్, ఏఐఎస్సిఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎం.వర ప్రసాద్ ,రాష్ట్ర కార్యదర్శి ఎం.మహర్షి,రాష్ట్ర కోశాధికారి డి. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు ప్రతి ఒక్కరి బాధ్యత

విశాలాంధ్ర - ఆలమూరు : ఓటు హక్కు ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆ ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి, పినపళ్ళ గ్రామ సర్పంచ్, సంగీత సుభాష్, టీడీపీ సినియర్ నాయకులు, ఆలమూరు ఏఎంసీ మాజీ చైర్మన్ వక్కపట్ల లక్ష్మణరావులన్నారు. వారి అధ్వర్యంలో శనివారం ఆలమూరు మండలంలోని పినపళ్ళ ఎంపీయుపి ప్రభుత్వ పాఠశాల ఆవరణలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో ముగ్గుల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేసారు. ముందుగా నూతన ఓటర్లుకు, అధిక సార్లు ఓటు హక్కును వినియోగిం చుకున్న వయోవృద్ధులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ యనమదల రాణి శ్రీనివాస్, బివిఎల్ఓలు, ప్రధాన ఉపాధ్యాయులు

ఈదల రమేష్, సిహెచ్ దేవికనకదుర్గ, వి రామకృష్ణ విఆర్ఓ బి ఉదయ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి వీర్రాజు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కరపలో..

విశాలాంధ్ర - కరప : జాతీయ ఓటర్ల దినోత్సవంను పురస్కరించుకుని తహసీల్దార్ ఎన్ సత్యనారాయణ ఆధ్వర్యంలో కరప జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి ప్రజలలో అవగాహన కల్పించడం జరిగింది. డిప్యూటీ తహసీల్దార్, ఆర్ఐ, వీఆర్వోలు, హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

వ్యక్తి దారుణ హత్య

విశాలాంధ్ర - కడియం : కడియం మండలం కడియపులంక గ్రామంలో మామ చేతిలో అల్లుడు హత్య గావించబడిన ఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. కడియం సిఐ అల్లు వెంకటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం స్థానిక పాత రామాలయం వీధిలో కోరుకొండ గ్రామానికి చెందిన శ్రీరంగం సూర్య వెంకట గణేష్ సుమారు రెండు సంవత్సరాల క్రితం నుంచి తన భార్య మాధవి , వారి ఇద్దరు పిల్లలతో అద్దెకు ఉంటున్నాడు. ఆయనకు మద్యం సేవించే అలవాటు ఉన్నది. మద్యం సేవించినప్పుడల్లా తన భార్యతో గొడవపడేవాడు. జనవరి 4 ఆయన ఇంటి నుండి వెళ్లిపోయి, తిరిగి 24 రాత్రి సుమారు 8:30 సమయంలో మద్యం సేవించి ఇంటికి వచ్చాడు. ఈ సమయంలో ఇంట్లో తన భార్యతో పాటు అత్తమామలు ఉన్నారు. సూర్య వెంకటగణేష్ తన భార్యతో డబ్బులు విషయమై గొడవ పడుతుండగా, అత్తమామలు నాగమణి, సత్తిబాబు అడ్డుపడ్డారు. ఆ గొడవలో సూర్య వెంకట గణేష్ తల మీద, రెండు కాళ్ళ మీద బలమైన గాయాలు తగిలాయి. బంధువులు 108 అంబులెన్స్‌లో కడియం సి హెచ్ సిలో జాయిన్ చేశారు. డాక్టర్ పరీక్షించి అప్పటికే చనిపోయినట్లు నిర్ధారించారు. ఈ విషయంపై సూర్య వెంకట గణేష్ తండ్రి ఉదయ భాస్కరరావు ఫిర్యాదు మేరకు కడియం సిఐ ఎ వెంకటేశ్వరరావు కేసు నమోదు చేసి, బాడీని పోస్టుమార్టం నిమిత్తం రాజమండ్రి గవర్నమెంట్ హాస్పిటల్‌కి తరలించినట్లు సిఐ వెంకటేశ్వరరావు తెలిపారు.

భారత రాజ్యాంగ విలువలు అందరూ తెలుసుకోవాలి

విశాలాంధ్ర -కొవ్వూరు : భారత రాజ్యాంగ విలువలను ప్రజాస్వామిక విలువలను తెలుసుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని కొవ్వూరు సర్వేపల్లి రాధాకృష్ణ హైస్కూల్ డైరెక్టర్ అక్షయపాత్ర శ్రీనివాస రవీంద్ర అన్నారు. గణతంత్ర దినోత్సవంలో భాగంగా శనివారం కొవ్వూరు పట్టణంలోని శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ హైస్కూల్ విద్యార్థులు స్వాతంత్ర సమరయోధుల వేషధారణలతో 100 అడుగుల జాతీయ పతాకంతో కొవ్వూరు పట్టణ పురవీధుల గుండా గణతంత్ర దినోత్సవం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అక్షయపాత్ర శ్రీనివాస రవీంద్ర మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రాన్ని అందించడంలో ఎందరో మహనీ యులు వారి ప్రాణాలు అర్పించారన్నారు. చిన్ననాటి నుండి విద్యార్థులలో దేశభక్తిని పెంపొందించే విధంగా వివిధ కార్యక్రమా లను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి రాధాకృష్ణ హై స్కూల్ ప్రిన్సిపాల్ అక్షయపాత్ర రశ్మిత, స్కూలు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ అమలు చేయాలి

విశాలాంధ్ర -కొవ్వూరు : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మొద్దు నిద్రను వీడి ఎన్నికల హామీలలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టి కే విశ్వేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం కొవ్వూరు పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం నందు కొవ్వూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధాళి భజావో కార్యక్రమాన్ని నిర్వహించారు. దేశం, రాష్ట్రంలో సంక్షేమ పాలన కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో టీకే. విశ్వేశ్వర్ రెడ్డి తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి రఫీ ఉల్లా బేగ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ డిసిసి అధ్యక్షులు డాక్టర్ వడియార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షులు పాలకుర్తి ప్రభాకర్ చాగల్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లోధర్ మార్టిన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద బాధ్యులపై చర్యలు : మంత్రి

విశాలాంధ్ర - రాజానగరం,సీతానగరం : రాజ మహేంద్రవరం మధురపూడి విమానాశ్రయ టెర్మినల్ విస్తరణ పనుల్లో ప్రమాదం చోటుచేసుకున్న ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ చేయిస్తామని బాధ్యులపై తప్పక చర్యలు ఉంటాయని రాష్ట్ర పర్యాటక,సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కందుల దుర్గేష్ అన్నారు. రాజానగరం నియోజవర్గంలోని మధురపూడి విమానాశ్రయం లో సంభవించిన ప్రమాద ఘటనపై స్పందించిన మంత్రి కందుల దుర్గేష్ రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ తో కలిసి ఘటనకు దారి తీసిన ప్రమాద స్థలాన్ని శనివారం సందర్శించి అక్కడ చోటుచేసుకున్న సంఘటనలు పరిశీలించారు.ఈ ఘటనకు దారి తీసిన పరిస్థితులపై అధికారులతో సమీక్షించి మంత్రి సంబంధిత వివరాలను ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కొంత కాలంగా ఇక్కడ టెర్మినల్ విస్తరణ, పలు విభాగాల పనులు జరుగుతున్న నేపథ్యంలో మొదటి అంతస్తు పైకప్పు ఏర్పాటు చేస్తుండగా పైన ఉన్న గిర్డర్ల బోల్ట్‌ను బిగించడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని అధికారులు వివరించారన్నారు. అదృష్టవశాత్తు ఘటనాస్థలంలో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదమే తప్పిందన్నారు. భారీ నిర్మాణాలు చేపట్టడంలో ప్రణాళిక చేయడం ఒక ఎత్తైతే వాటిని కార్యాచరణలో పెట్టడం మరొక పెద్ద సవాల్ అన్నారు. ఈ ఘటనకు సంబంధించిన నివేదికను అధికారులతో తెప్పించుకొని ఏ విధంగా ముందుకెళ్లాలని అంశంపై ఆలోచిస్తామ న్నారు. మధురపూడి విమానాశ్రయం టెర్మినల్ భవనం ప్రమాద ఘటన ప్రదేశాన్ని పరిశీలించిన రాజమండ్రి పార్లమెంటు సభ్యులు దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ మధురపూడి విమానాశ్రయంలో నూతన టెర్మినల్ నిర్మాణ సందర్భంగా రాష్ట్రర్లు కూలడం దురదృష్టకరం మని,అధికారులతో సమీక్షించారు. విచారణ అనంతరం ఎవరి లోపాలైన ఉన్నట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కాంట్రాక్ట్ తీసుకున్న చెన్నై రెనాటస్ ప్రాజెక్ట్, ఎండి మనోజ్ పూసపున్, వైస్ ప్రెసిడెంట్ కరు బాకరన్, ప్రాజెక్ట్ డిజిఎం శరవణన్ లను ఈ ఘటనపై ఎంపీ పురందేశ్వరి నిలదీశారు. .మంత్రి,ఎంపీ పర్యటనలో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, ఎయిర్పోర్ట్ అధికారులు,ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాణి సుస్మితకు ఉత్తమ ఆర్డీవో అవార్డు

విశాలాంధ్ర -కొవ్వూరు : ఉద్యోగులలో తగిన ప్రతిభ కనబరిచే వారిని ప్రభుత్వం గుర్తిస్తుందని అనడానికి ఇదే నిదర్శనం. కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మితకు ఉత్తమ ఆర్డీవోగా ప్రభుత్వం అవార్డు ప్రకటించింది ఈ నేపథ్యంలో ఈమె శనివారం అమరావతిలో ఉన్నతాధికారుల చేతుల మీదుగా అవార్డు అందుకోనున్నారు. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం ఆర్డీవోగా మొదటిసారి బాధ్యతల స్వీకరించారు. ఇటీవల జరిగిన బదిలీలపై కొవ్వూరు ఆర్డీవోగా వచ్చారు. ఆర్డీవో ఉత్తమ అధికారిగా ఎంపికై నేడు అవార్డు తీసుకోనున్నారు.

లింక్ దస్తావేజులు పోయినవి

మా క్లయింటు పూర్వం తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, కాకినాడ అర్బన్ మండలం, కాకినాడ, కొండయ్యపాలెం డోర్ నెం. 1-5-15 రు కాపురస్థులు శ్రీ ముమ్మిడి వీరరాఘవులు గారి కుమారుడు ముమ్మిడి దుర్గరాజు గారు మాకు ఇచ్చిన సంజాయిషిపై యావన్మందికీ తెలియజేయునది ఏమనగా:

మా క్లయింటు ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని ది.18-06-2011వ తేదిన క్రయ దస్తావేజు రిజిస్ట్రార్ డాక్యుమెంట్ నెం. 4840/2011, రీత్యా మా క్లయింటు రావి కొండలరావు రాగాల తరుపు జనరల్ పవర్ అఫ్ అటార్నీ హోల్డర్ చోడిశెట్టి శ్రీనివాసరావు గారి వద్దనుండి కొనుగోలుచేసి ఉన్నారు. సదరు ఆస్తి తాలూకు ఒరిజినల్ లింక్ దస్తావేజులు (1) దస్తావేజు నెం. 5916/1996, ది. 22-08-1996వ తేది తాలుకు లింక్ క్రియ దస్తావేజు మరియు (2) దస్తావేజు నెం. 12241/2005, ది. 05-10-2005 వ తేది తాలుకు లింక్ క్రియ దస్తావేజు. మా క్లయింటు ది. 18-01-2025 వ తేదిన ఉదయం 10.00 గంటల సమయంలో జెరాక్స్ తీసుకొను నిమిత్తం మా క్లయింటు వారి ఇంటి వద్ద నుండి అనగా కొండయ్య పాలెం నుండి భానుగుడి జంక్షన్ వద్ద గల జెరాక్స్ షాపు వద్దకు పైన ఉదహరించిన ఒరిజినల్ లింక్ క్రియ దస్తావేజులును సంచిలో ఉంచుకొని భానుగుడి జంక్షన్ వద్ద గల జెరాక్స్ షాపు వద్దకు వెళ్ళి సంచిలో చూడగా ఒరిజనల్ లింక్ క్రియ దస్తావేజులు దారిలో ఎక్కడో పడిపోయి నట్లు తెలియవచ్చినది.

కావున యావన్మందికీ తెలియజేయునది ఏమనగా ఈ క్రింది ఉదాహరించిన దస్తావేజులు అనగా 1) దస్తావేజు నెం. 5916/1996, ది. 22-08-1996వ తేది తాలుకు లింక్ క్రియ దస్తావేజు మరియు 2) దస్తావేజు నెం. 12241/2005, ది. 05-10-2005వ తేది తాలుకు లింక్ క్రియ దస్తావేజు ఎవరికైన దొరికిన యెడల ఈ క్రింది చిరునామాకు తీసుకొనివచ్చి ఇచ్చిన యెడల మీకు తగిన పారితోషకం యివ్వబడును.

షెడ్యూలు: పూర్వం తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ సబురిజిస్ట్రారులో చేరిన ఎస్. అచ్యుతాపురం గ్రామపంచాయతీకి చెందిన, ఎస్. అచ్యుతాపురం గ్రామ తాలూకు మధురానగర్ ఏరియాలోని, జిరాయతి పల్లం సర్వే నెం. 162రులో య.2.76ట్లులో ప్లాటు నెం. 794రు తాలూకు చ.గ.209లు లేక 174.76 చ.మీలు ఖాళీ స్థలమునకు హద్దులు, కొల్తలు వివరం:

తూర్పు: అ.57.0లు లేక 17.37 మీటర్లు ప్లాటు నెం. 793రు స్థలం. **పడమర:** అ.57.0లు లేక 17.37 మీటర్లు ప్లాటు నెం. 795రు స్థలం. **ఉత్తరం:** అ.33.0లు లేక 10.06 మీటర్లు అ.33.0లు వెడల్పు గల రోడ్డు. **దక్షణం:** అ.33.0లు లేక 10.06 మీటర్లు ప్లాటు నెం. 782రు స్థలం.

సదరు హద్దులు మధ్యస్తమైన చ.గ. 209లు స్థలము, అందలి నీటివసరులు, మార్గపు హక్కులు, వగైరా యావత్తు యీజిమెంటు హక్కులతో సర్వం సహా.

పలివెల వెంకటేశ్వరరావు

అడ్వకేట్, డోర్ నెం. 1-12-5, మిలటరి రోడ్, భానుగుడి జంక్షన్ దగ్గర, కాకినాడ. సెల్: 9848848152

కాకినాడ.
ది.25-01-2025.

చెత్త నుంచి కంపోస్టు ఎరువు తయారీ : పట్టాభిరామ్

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : ప్రస్తుతం ఏలూరు నగరంలో రోజుకి 103 మెట్రిక్ టన్నుల చెత్త బయటకి వస్తుందని అందులో తడి చెత్త 60 టన్నులు వస్తే పొడి చెత్త 43 టన్నులు వస్తుందని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్ అన్నారు. అలాగే గత వైసీపీ ప్రభుత్వ పాలకులు నిర్లక్ష్యం కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా 85 లక్షల టన్నుల చెత్తని వదిలివెళ్తే ఒక్క ఏలూరులోనే 60 వేల టన్నుల చెత్తని వదిలి వెళ్లారని పట్టాభిరామ్ మండిపడ్డారు. శనివారం ఏలూరు మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో స్థానిక ఎంఎల్ఏ బడేటి రాధాకృష్ణయ్య, మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ కే.భాను ప్రతాప్ ఇతర అధికారులతో చైర్మన్ పట్టాభిరామ్ సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తడి చెత్తని ప్రాసెస్ చేసి వర్మి కంపోస్టుగా మార్చిన తర్వాత దానిని బ్యాగింగ్ చేసి మార్క్ ఫెడ్ ద్వారా రైతులకి అందిస్తామని చెప్పారు. అలాగే పొడి చెత్తలో వచ్చిన ప్లాస్టిక్, పేపర్ నీ కొనడానికి ప్రైవేట్ ఏజెన్సీలు సిద్ధంగా ఉన్నాయని పట్టాభిరామ్ వివరించారు. ఇందులో డ్వాక్రా మహిళను భాగస్వాముల్ని చేసి వారికి ఆర్థిక ప్రయోజనం కలిగేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. అలాగే స్థానిక ఎంఎల్ఏ కోరిక మేరకు ఏలూరులో ఉన్న శానిటేషన్ ఉద్యోగుల కొరత గురించి మునిసిపల్ శాఖా మంత్రి నారాయణ, సిడిఎంఏతో మాట్లాడి పరిష్కరిస్తామ న్నారు. ఏలూరు నగరంలో కూడా 60 వేల టన్నుల చెత్తని వదిలి వెళ్లారని అందులో 15 వేల టన్నులు చెత్తనీ మాత్రమే క్లియర్ చేశారని మిగతా పేరుకుపోయిన చెత్తని పెట్టుకున్న లక్ష్యం ప్రకారం అక్టోబర్ 2 గాంధీ జయంతి స్వచ్ఛ దివస్ నాటికి పూర్తిగా నిర్మూలించే చర్యలకు శ్రీకారం చుట్టామని పట్టాభిరామ్ స్పష్టం చేసారు. ఇక నుంచి చెత్త ని తరలించే అన్ని వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ సిస్టంని ఏర్పాటు చేసి అతి త్వరలో విజయవాడలో ఏర్పాటు చేయబోతున్న ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా అంతా మానిటర్ చేస్తామని పట్టాభిరామ్ తెలిపారు.

పెద్దాపురం పురపాలక సంఘం

ఇంజినీరింగ్ విభాగం

ఇ-ప్రొక్యూర్ మెంట్ టెండర్ నోటీసు

ఆర్.ఒ.సి. నెం.745/2024-E1 తేదీ : 25-01-2025

పెద్దాపురం పురపాలక సంఘ పరిధిలో 15వ ఆర్థిక సంఘం నిధులతో 7 పనులను మరియు సాధారణ నిధులతో 31 పనులను మొత్తం ఎస్టిమేట్ కాంట్రాక్టు విలువ **రూ.2,03,55,372/- లతో** ఇ-ప్రొక్యూర్ మెంట్ ద్వారా టెండర్లు కోరడమైనది.

For 14 works

బిడ్ డాక్యుమెంట్ లభ్యత (ఆన్ లైన్)	: ది. 25-01-2025 తేదీ సాయంత్రం 6.00 గం.ల నుండి
బిడ్ దాఖలు ముగింపు తేదీ	: ది. 30-01-2025 తేదీ ఉదయం 11.30 గం.ల వరకు

For 24 works

బిడ్ డాక్యుమెంట్ లభ్యత (ఆన్ లైన్)	: ది. 30-01-2025 తేదీ ఉదయం 11.00 గం.ల నుండి
బిడ్ దాఖలు ముగింపు తేదీ	: ది. 13-02-2025 తేదీ సాయంత్రం 5.00 గం.ల వరకు

ఇతర వివరములు : www.tender.apeprocurement.gov.in
Phone Nos. 9849905811, 9849907062

కమిషనర్, పెద్దాపురం పురపాలక సంఘం

'ఈ-శ్రమ్' పోర్టల్ నమోదుపై సమీక్ష

విశాలాంధ్ర ప్రతినిధి -ఏలూరు : జిల్లాలో అసంఘటిత రంగాల్లో పని చేస్తున్న కార్మికులను ప్రతీ ఒక్కరిని 'ఈ-శ్రమ్' పోర్టల్‌లో మార్చి 31లోపు నమోదు చేయాలని కలెక్టర్ కె.వెట్రిసెల్వి సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని గౌతమీ సమావేశపు హాలులో శనివారం అసంఘటిత కార్మికులను 'ఈ-శ్రమ్' పోర్టల్ నమోదు కార్యక్రమంపై అధికారులతో కలెక్టర్ సమీక్షిం చారు. కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో 5 లక్షలకు పైగా అసంఘటిత రంగం లో కార్మికులుగా పనిచేస్తున్నారని, వారికి సామాజిక భద్రతతో పాటు వివిధ సంక్షేమ పథకాలను అందించేం దుకు వారందరినీ 'ఈ-శ్రమ్' పోర్టల్‌లో నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. ఈ పథకంలో చేరేందుకు 16 నుంచి 59 సంవత్సరాలలోపు వయస్సు ఉండాలని, ఆదాయపు పన్ను చెల్లించనివారు, ఎంప్లాయిస్ ప్రొవిడెంట్ ఫండ్, ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్సు సదుపాయం లేనివారు అర్హులన్నారు. 'ఈ-శ్రమ్' పోర్టల్‌లో నమోదైన ప్రతీ కార్మికుడికి ఒక సంవత్సరం పాటు ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన కింద రూ.2 లక్షల రూపాయల వరకు ప్రమాద భీమా సౌకర్యం ఉచితంగా కల్పించనున్నట్లు తెలిపారు.వ్యవసాయ అనుబంధ ఉపాధి పనివారు, రైతులు, వ్యవసాయ కూలీలు, నర్సరీలు, ఉద్యానవనాల పనివారు, పాడిపరిశ్రమ, చేనేత కార్మికులు, మత్స్యకారులు, భవన నిర్మాణం, వివిధ అనుబంధ రంగాలలో పనిచేసే అర్హుల న్నారు. కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ పి.శ్రీని వాస్, జిల్లా పరిషత్ సీఈఓ కె.సుబ్బారావు, డిఆర్‌డిఏ పీడీ ఆర్.విజయ రాజు, కార్మిక శాఖ అసిస్టెంట్ కమీషనర్ జి.నాగేశ్వరరావు, డ్వామా పీడీ సుబ్బారావు పాల్గొన్నారు.

కాకినాడలో క్రెడై కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర - కాకినాడ : జిల్లా కేంద్రంలో కాకినాడలో క్రెడై కార్యాలయం ప్రారంభమైంది. క్రెడై జాతీయ అధ్యక్షుడు శేఖర్ రెడ్డి, తెలంగాణ అధ్యక్షుడు రామిరెడ్డి, ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు రాజా శ్రీనివాస్‌తో కలిసి కాకినాడ చాప్టర్ కార్యాలయాన్ని స్థానిక గొడారిగుంట ప్రాంతంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రానికి చెందిన వివిధ ప్రాంతాల నుండి క్రెడై సభ్యులు పాల్గొన్నారు. అనంతరం జాతీయ అధ్యక్షులు శేఖర్ రెడ్డితో కాకినాడ చాప్టర్ అధ్యక్షుడు విజయ్ కుమార్ ఏర్పాటు చేసిన ఇష్టాగోష్టిలో రాష్ట్రంలో వివిధ హోదాల్లో ఉన్న క్రెడై సభ్యులు ప్రస్తుతం బిల్డర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడు శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ముందుగా కాకినాడలో సొంత భవనం ప్రారంభించినందుకు సభ్యులకు అభినందనలు తెలియజేశారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాలతో పాటు మారుమూల గ్రామాల్లో సైతం క్రెడై సభ్యులు మధ్య తరగతి వారికి అత్యంత అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఇంటి నిర్మాణం చేసి గృహ సముదాయాలు ఏర్పాటు చేసి అందించడంలో అభినందనీయమన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో క్రెడై 20 చాప్టర్లకు కాకినాడ చాప్టర్ కార్యాలయంతో 8 చాప్టర్లు ప్రారంభం అయ్యాయని మిగిలిన చాప్టర్లతో పాటు రాష్ట్ర రాజధానిలో కూడా రాష్ట్ర కార్యాలయం ఏర్పాటుకు సభ్యులు అందరూ కృషి చేయాలన్నారు. జి రామిరెడ్డి, వైవి రమణరావు, రాజా శ్రీనివాస్లు మాట్లాడుతూ కాకినాడ క్రెడై కార్యాలయం ప్రారంభించడం తమకు చాలా ఆనందంగా ఉందని నిర్మాణ రంగంలో బిల్డర్లు ఎదుర్కొంటున్న సమస్యలను చాప్టర్ కార్యాలయంలోనే పరిష్కరించే విధంగా లేని పక్షంలో రాజధానిలోని పరిష్కరించే విధంగా సభ్యులు ఏర్పాటు చేయాలని జాతీయ అధ్యక్షుడు శేఖర్ రెడ్డికి సూచించారు. ఈ కార్యక్రమంలో శివారెడ్డి, రాజశేఖర్, నెక్కంటి శ్రీనివాస్, గారపాటి రాయుడు, బలరాం, ప్రసన్న, టివి రమణ రావు, బి శ్రీనివాస్, కె రాజశేఖర్, పి రాంబాబు, యంఎన్ఆర్ చక్రవర్తి తదితర సభ్యులు ఈ కార్యాలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

విశాలాంధ్ర - కాకినాడ : జెఎన్‌టియుకె ప్రాంగణంలో 25 శనివారం సాయంత్రం సెనేట్ హాలు నందు జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని జెఎన్‌టియుకె ఎన్ఎస్ఎస్ సెల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. జెఎన్‌టియుకె ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డా జి శ్యామ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ కెవిఎస్‌జి మురళీకృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేయగా అతిథులుగా రెక్టార్ ప్రొ కెవి రమణ, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ వి రవీంద్రనాథ్‌లు పాల్గొన్నారు.ఇన్‌ఛార్జి ఉపకుల పతి ప్రొ కెవిఎస్‌జి మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగిం చుకోవడంతో మన దేశం ప్రజాస్వామ్య దేశంగా వెలుగొందుతుందన్నారు. అనంతరం అతిథులు విద్యార్థుల చేత ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రతిజ్ఞ చేయించగా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు నిర్వహించిన పలు పోటీలలో విజేతలుగా అతిథులు మెమెంటోలను అందజేసి అభినందించారు. రెక్టార్ ప్రొ కెవి రమణ, జెఎన్‌టియుకె ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డా జి శ్యామ్‌కుమార్, డైరెక్టర్లు ప్రొ ఏఎం ప్రసాద్, ప్రొ ఏఎస్ఎన్ చక్రవర్తి, మాజీ ఉపకులపతి ప్రొ జివిఆర్. ప్రసాదరాజు పాల్గొన్నారు.